ఈనాడు
అమరావతి

సోమవారం 21 ఆగస్టు 2017 | 20 పేజీలు



ఆదివారం మహా ప్రసాదం

మెనూ ప్రకారం ఆదివారం బిర్యానీ కోసం ఎదురుచూసిన వసతిగృహ విద్యార్థులకు నిరాశే ఎదురైంది...ఆదివారం రానే వచ్చింది...మమ్మల్ని దాటేసి వెళ్లిపోయింది..అన్నట్లు విద్యార్థులు .నిస్సహాయంగా నిలిచారు..గుంటూరు జిల్లా వేమూరు హాస్టల్ విద్యార్థినులను పట్టించుకునే నాథుడే లేడు. దీంతో వీరు పక్కనున్న గుడిలో అన్న సమారాధనకు వెళ్లి ఆదివారం అదే మహా ప్రసాదం అంటూ భోజనం చేశారు...

'న్యూస్‌టుడే' పరిశీలన విశేషాలు.. 8లో

ఒత్తిళ్లకు తలొగ్గారా..!

ఇంటర్‌లో అమలు కాని బయోమెట్రిక్
బోగస్ హాజరుతో సొమ్ము చేసుకుంటున్న వైనం
ఇంటర్ బోర్డు ఆదేశాలు బేఖాతరు

ఈనాడు, అమరావతి

వేసవి సెలవులు అనంతరం జూన్ 1 నుంచి కళాశాలలు పునః ప్రారంభమయ్యాయి. అవి ప్రారంభానికి ముందు నుంచే ప్రతి కళాశాల యాజమాన్యం జూన్ ఒకటి కల్లా బయోమెట్రిక్ హాజరు యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించి ఈ మేరకు యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించారు. ఒకవేళ ఎవరైనా వాటి ఏర్పాటుకు నిరాకరిస్తే కళాశాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇవేమీ యాజమాన్యాల చెవికెక్కలేదు. వాటి ఏర్పాటును విస్మరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్న బోర్డు అధికారులు ప్రస్తుతం నోరుమెదపటం లేదు. దీంతో యధేచ్ఛగానే అనేక కళాశాలల్లో విద్యార్థులు తరగతులకు రాకపోయినా ఉదారంగా హాజరు వేసి ఆ మేరకు అక్రమాలకు పాల్పడుతున్నారు. కొన్ని ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాలలు పిల్లలు రాకున్నా హాజరు వేసి ఆ మేరకు విద్యార్థుల నుంచి వేలకు వేలు దండుకుంటూ దీన్ని వ్యాపారంగా మలుచుకుంటున్నాయి.

ఆర్ఐఓలే బాధ్యులన్నారు?

ఏదైనా జిల్లాలో బయోమెట్రిక్ హాజరు అమలు (మిగతా 19లో)



ఉపకార వేతనాల్లో అక్రమాలు.. బోగస్ హాజరు నివారణే లక్ష్యాలుగా ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ కళాశాలల్లో అమలు చేస్తామన్న బయోమెట్రిక్ హాజరు విధానం మాటలకే పరిమితమైంది. ఈ విషయంలో ఇంటర్ బోర్డు మొదట ఆర్భాటం చేసింది. అది ఉత్తుత్తిదేనని తేలిపోయింది. ఇప్పటికే కళాశాలలు ప్రారంభమై రెండున్నర నెలలు గడిచిపోయింది. ఇప్పటి దాకా రాజధాని పరిధిలో కృష్ణా-గుంటూరు జిల్లాల్లోని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లోనే కాదు.. చివరకు ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో మచ్చుకైనా బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తున్న దాఖలాలు లేవు.

నిరుద్యోగ భృతికి వేళాయె..!



ఉపాధి కార్యాలయాల ఆధునికీకరణకు చర్యలు

విద్యార్హతల వారీగా వివరాల సేకరణ

కృష్ణా- గుంటూరులో 1.07 లక్షల మంది గుర్తింపు

ఈనాడు, అమరావతి

ఎన్నికల హామీలో భాగంగా తెదేపా చేసిన నిరుద్యోగ భృతి వాగ్దానం త్వరలో సాకారం కానుంది. నిజంగా ఇది నిరుద్యోగులకు తీపి కబురులాంటిది. డిగ్రీ, పీజీలు చేసి ఎలాంటి కొలువులు లేకుండా ఖాళీగా ఉంటున్న నిరుద్యోగులకు ఉద్యోగాలకు సరిపడా నైపుణ్యాలను పెంపొందించుకోవటానికి లేదా పోటీ పరీక్షలకు తర్ఫీదు పొందటానికి దోహదపడేలా నిరుద్యోగ భృతిని ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు వాగ్దానం చేశారు. దాన్ని ఇప్పుడు అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా నిరుద్యోగుల వివరాలను నమోదు చేసుకునే జిల్లా ఉపాధి కార్యాలయాలను (జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజెస్) అన్ని హంగులతో బలోపేతం చేయటంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు కార్యాలయాలను పూర్తిగా కంప్యూటరీకరణ చేయటానికి చర్యలు ముమ్మరమయ్యాయి. నిరుద్యోగులకు సంబంధించిన డేటా ఉపాధి కార్యాలయాల్లోనే ఉంటుంది. గత కొంతకాలంగా ప్రభుత్వాలు ఉపాధి కార్యాలయాలను చిన్నచూపు చూడటంతో కనీసం ఇక్కడ నిరుద్యోగుల వివరాలను నమోదు చేసుకునేందుకు అవసరమైన కంప్యూటర్లు, ఇతరత్రా సామగ్రి కూడా లేదంటే అతిశయోక్తి కాదేమో. ఒక్క కార్యాలయాల నిర్వహణ పరంగానే కాదు.. మానవ వనరుల కొరత కూడా ఈ కార్యాలయాల్లో ఉంది. కనీసం ఒప్పంద ఉద్యోగుల నియామకానికి ఇక్కడ చర్యలు లేవు. దీంతో ఉన్నవారిపైనే పనిభారం ఉంటోంది. తొలుత ఇవన్నీ అధిగమించి త్వరలోనే నిరుద్యోగభృతిని చెల్లించటానికి కార్యాలయాలను సన్నద్ధం చేయాలనే ఆలోచనకు తాజాగా ప్రభుత్వం రావటంతో ఉపాధి (మిగతా 19లో)

టిక్కెట్ ధర తగ్గొచ్చు..!



దసరాలోపు అందుబాటులోకి అంతరాలయ దర్శనం

రూ.300ను రూ.150కు తగ్గించేందుకు ప్రతిపాదనలు

ప్రయత్నిస్తున్న దుర్గగుడి పాలకమండలి

వివరాలు..19లో

చదువుకున్నవారే
మోసపోతున్నారు

ఉంగుటూరులో పనిచేసే ఓ ఉపాధ్యాయుడికి ఓ రోజు ఫోన్ వచ్చింది. తాను ఎస్‌బీఐ నుంచి మాట్లాడుతున్నానని ఒకరు పరిచయం చేసుకున్నారు. డెబిట్ కార్డు నెంబరు, దాని వెనుక ఉండే సీవీవీ నెంబరు చెప్పి.. మీకు పిన్ వస్తుందన్నాడు. ఉపాధ్యాయుడి మొబైల్‌కు వచ్చిన ఎస్ఎంఎస్‌లోని పిన్ నెంబరును అడిగి తెలుసుకున్నాడు. ఖాతా నుంచి రూ.72,499 మొత్తం డ్రా అయినట్లు సందేశం వచ్చింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రూ.54,500 రాబట్టగలిగారు. విచారణలో ఇది పేటీఎం వ్యాలెట్‌కు మళ్లించినట్లు తేలింది.

.. ఇలా నిత్యం ఎంతో మంది కేటుగాళ్ల చేతిలో తేలికగా మోసపోతున్నారు. ఒకరా.. ఇద్దరా.. ఏకంగా ఏడాదిన్నర సమయంలో 97 మంది ఈ విధంగా మోసపోయారు. ఇవి కేసుల వరకు వచ్చిన వివరాలు మాత్రమే. పోయిన సొమ్ము ఎటూ పోయింది, ఇక కేసులు ఎందుకులే అనుకునే వారే అధికం. ఈ విధమైన నేరాలపై అవగాహన లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. దీని వల్ల రాజధాని విజయవాడలో అత్యధికంగా 83 మంది విద్యావంతులే ఎక్కువ ఉండడం విశేషం. అందరూ దాదాపు రూ. 19 లక్షలు పైగా సొమ్ము పోగొట్టుకున్నారు.

- ఈనాడు, అమరావతి

కథనం 4లో...

97
జిల్లాలో గత ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు నమోదైన సైబర్ నేరాలు

83
సైబర్ నేరాల్లో మోసపోయిన విద్యావంతులు

12
మోసపోయిన పాక్షిక అక్షరాస్యుల సంఖ్య

02
ఖాతాల నుంచి డబ్బు పోగొట్టుకున్న నిరక్షరాస్యులు

రూ.13.51లక్షలు
సైబర్ పోలీసులు తిరిగి రాబట్టిన సొమ్ము

రూ.19.17లక్షలు
ఇప్పటి వరకు నగరవాసులు పోగొట్టుకున్న మొత్తం



సన్మానం పొందిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్లతో ముఖ్యఅతిథి సంయుక్త పోలీసు కమిషనర్ బీవీ రమణకుమార్, తదితరులు

మాస్టర్ అథ్లెట్లను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్లకు సన్మానం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మాస్టర్ అథ్లెట్లను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీసు బీవీరమణకుమార్ పేర్కొన్నారు. ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలోని జిల్లా మాస్టర్ అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్ల సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యువత చదువుపైనే దృష్టి పెడుతుందని, చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలన్నారు. ఏడు పదుల వయసు పైబడినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశ ప్రతిష్ఠను ఇనుమడించే విధంగా అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఇటీవల మలేషియాలో జరిగిన ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 70+ కేటగిరీలో ఏవీసుబ్బలక్ష్మి రెండు పసిడి, రెండు రజత, 60+ కేటగిరీలో టి.పార్థసారథి ఒక పసిడి, రజతం, 45+ కేటగిరీలో పి.పద్మజ రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ టివీరావు, జిల్లా మాస్టర్ అథ్లెటిక్ సంఘం అధ్యక్షుడు ముసునూరి రవి, వీవీసుబ్బారావు, కోశాధికారి ఆర్.అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి ఇసుక మేటల తొలగింపు అనుమతుల రద్దు

విజయవాడ సబ్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తోట్లవల్లూరు మండలం దేవరపల్లిలోని సుమారు 3.50 ఎకరాల పట్టా భూమిలో ఇసుక మేటల తొలగింపునకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్టు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. రెవెన్యూ, జలవనరులు, గనుల, వ్యవసాయ శాఖల అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, గనుల శాఖ ఏడీ దీనిపై విచారణ జరిపి సమగ్ర వివరాలను అందిచాలని సూచించారు.

నవ్యాంధ్రకు జల క్రీడాహారం

నాగాయలంక, న్యూస్‌టుడే

రాష్ట్రాన్ని జలక్రీడాకారుల కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం జల క్రీడల కేంద్రాల ఏర్పాటుకు చేస్తున్న కసరత్తు తుదిదశకు చేరుకుంది. కృష్ణా జిల్లా పరిధిలోని ఇబ్రహీంపట్నం, నాగాయలంక ప్రాంతాల్లో జలక్రీడల శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కావాల్సిన భూమి సమస్య తొలగిపోవటంతో సోమవారం జలక్రీడా కేంద్రాలపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడనుంది. నాగాయలంకలో శ్రీరామ పాద క్షేత్రం ఘాట్ సమీపంలో 70 సెంట్ల ప్రభుత్వ భూమిని జలక్రీడల అకాడమీ కోసం రెవెన్యూ అధికారులు కేటాయించగా తాత్కాలిక వసతి ఏర్పాటు కోసం కె.పాలెం ప్రాథమిక పాఠశాలను ఎంపికచేశారు. రాజధాని సమీపంలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద మూడెకరాల భూమిని జలక్రీడల కేంద్రం కోసం సేకరించగా ఇక్కడ భవనాల నిర్మాణం పూర్తయిన అనంతరం కార్యకలాపాలు ప్రారంభించేందుకు జిల్లా క్రీడా ప్రాధికారిత సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

నాగాయలంకలో అకాడమీకి అంగీకరించిన అధికారులు..!



నాగాయలంకలో జరిగిన పడవల పోటీలు (దాచినచిత్రం)

నేడు విజయవాడలో వెలువడనున్న ప్రకటన

జలక్రీడల శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సోమవారం విజయవాడలో అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేలా విజయవాడ పున్నమీ ఘాట్ వద్ద సోమ, మంగళవారాల్లో క్రీడా ప్రాధికారిత సంస్థ జలక్రీడల క్రీడాకారులతో ప్రత్యేకంగా ప్రదర్శనలు ఇస్తారు. ఆదివారం సాయంత్రం దీనికి సంబంధించి పలువురు క్రీడాకారులు ముందస్తుగా రిహార్సిల్స్ చేసుకోగా సోమవారం సాయంత్రం మూడు గంటల నుంచి ఈ ప్రదర్శనలు ఉంటాయి.



కేరళలో బ్యాక్‌వాటర్‌లో కయాకింగ్ చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో నాలుగుచోట్ల జలక్రీడల కేంద్రాలు

జలక్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి మెరికల్లాంటి క్రీడాకారులను తయారుచేసేందుకు రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో జలక్రీడల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. కృష్ణా జిల్లా పరిధిలోని నాగాయలంక, ఇబ్రహీంపట్నం వద్ద, పశ్చిమ గోదావరి జిల్లా ఎర్రకాలువ వద్ద, విజయనగరం జిల్లా తాటిపూడి వద్ద జలక్రీడల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. గత నాలుగురోజులుగా రాష్ట్ర క్రీడా ప్రాధికారిత సంస్థ, జలక్రీడల నిపుణులతో ఆయా కేంద్రాల్లో పరిశీలన చేపట్టి అక్కడి పరిస్థితులకనుగుణంగా డిజైన్‌లను రూపొందిస్తున్నారు. ఆదివారం రాష్ట్ర కయాకింగ్ అండ్ కనోయింగ్ సొసైటీ కార్యదర్శి సాంబశివారెడ్డి నాగాయలంక ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ జలక్రీడల అకాడమీ ఏర్పాటుకు ఎలాంటి వనరులు కల్పించాలనే విషయమై అధ్యయనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కయాకింగ్, కనోయింగ్ విభాగంలో 19 రకాల పోటీలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఉన్నాయని, వాటిలో క్రీడాకారులకు శిక్షణ ఇస్తామని సాంబశివారెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం కేటాయించిన భూములను, బ్యాక్‌వాటర్‌తో కూడిన నదీపాయను సద్వినియోగం చేసుకుంటామన్నారు.

త్వరలో అకాడమీ ఏర్పాటు

నాగాయలంకలో జలక్రీడల నిర్వాహకులకు అనువైన స్థలం నదిని ఆనుకొని లభించడంతోపాటు తాత్కాలికంగా శిక్షణ పొందేవారికి వసతి కల్పించేందుకు భవనాలు కూడా అందుబాటులో ఉండటంతో రాబోయే ఒకట్రెండు నెలల్లోనే నాగాయలంకలో జలక్రీడల శిక్షణ కేంద్రం ప్రారంభం కానుంది. దాదాపు 30కిపైగా వివిధ రకాల బోట్లతో 40 మంది విద్యార్థులకు కయాకింగ్, సెయిలింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. కేరళ రాష్ట్రంలో మాత్రమే బ్యాక్‌వాటర్ పాయల్లో నదీ ప్రవాహానికి ఎదురుగా శిక్షణ పొందే వీలు ఉండగా నాగాయలంకలోని బ్యాక్‌వాటర్ పాయలోనూ అలాంటి పరిస్థితులే ఉండటంతో కయాకింగ్‌లో శిక్షణ పొందే విద్యార్థులకు సామర్థ్యం అధికమయ్యే అవకాశం ఏర్పడుతుందని



శివారెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నంలో నది గ్రామానికి దూరంగా ఉండటంతో అక్కడ మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేయటం పూర్తయిన తరువాత జలక్రీడల కేంద్రాన్ని ప్రారంభించవచ్చని తెలుస్తోంది. నాగాయలంకలో రానున్న పదిపదిహేను రోజుల్లో జలక్రీడలపై ఈ ప్రాంతవాసులకు అవగాహన కల్పించేలా ఒక భారీ ప్రదర్శనను ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని.. ఇప్పటికే జలక్రీడల శిక్షణ పొందిన క్రీడాకారులతో కయాకింగ్, సెయిలింగ్ విన్యాసాలు చేయిస్తున్నామని శివారెడ్డి తెలిపారు. ఆదివారం నాగాయలంక ఘాట్‌ను, జలక్రీడల కోసం కేటాయించిన భూమిని తహశీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ మండవ బాలవర్ధిరావుతో కలిసి ఆయన పరిశీలించారు.

'ఆ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి'



కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు

గుణదల(విజయవాడ ఈఎస్‌టీ), న్యూస్‌టుడే: లైసెన్స్‌డ్ సర్వేయర్లకు సంబంధించి జీఓ 199లో పొందుపరిచిన ఎనెగ్జర్-3 విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ బి.శంకర్ పేర్కొన్నారు. ఆదివారం యంజీ రోడ్డులోని హోటల్‌లో జరిగిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ఈ జీఓలో లైసెన్స్‌డ్ సర్వేయర్సు 2 ఫ్లోర్లు, 300చ.గజాలు స్థల విస్తీర్ణ పరిధిలో మాత్రమే ప్లాన్ డ్రాఫ్ట్ చేసేలా నిబంధన విధించారని తెలిపారు. దీని వల్ల ఎన్నో సంవత్సరాలుగా ఈ వృత్తినే నమ్ముకున్న అనుభవజ్ఞులైన సర్వేయర్లు తమ జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ఆన్‌లైన్ ప్లాన్లు అప్రూవల్ విధానంలో తలెత్తుతున్న లోపాల వల్ల సంబంధిత లైసెన్స్‌డ్ టెక్నికల్ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జీఓ 199లో ఎనెగ్జర్-3 విధానాన్ని ఉపసంహరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు డి.నాగశ్రీనివాస్, మదనగోపాల్, లలితారాం, రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

29న కలెక్టరేట్ల ఎదుట నిరసన దీక్ష

గుంటూరువారితోట: పాత పింఛను విధానం పునరుద్ధరణకై 13 జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ఒక రోజు నిరసన దీక్ష చేపడుతున్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోసఫ్ సుధీర్‌బాబు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు అధ్యక్షత ఆదివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ బదిలీల్లో జరిగిన అసంబద్ధాలను పరిష్కరించాలన్నారు. స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం-2017ను అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ చట్టం అమలైతే విద్య కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ కానుందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.గౌరీశంకర్, అదనపు ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మరియదాస్, కేవీ సుబ్బారావు, బెన్‌హర్ బాబు, రాష్ట్ర బాధ్యులు ఎస్ఎం సుభానీ, కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామచంద్రయ్య, గౌరవాధ్యక్షుడు ఎం.వెంకటకోటయ్య, పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇంద్రకీలాద్రిపై చేపడుతున్న పనులను అధికారులు వేగవంతం చేశారు. దసరా ఉత్సవాల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు నత్తనడక సాగుతున్న హైపవర్ లిఫ్టులు, ఘాట్ రోడ్డు అభివృద్ధితో పాటు మల్లేశ్వరాలయం పునఃనిర్మాణం పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



టవర్ క్రేన్‌తో మల్లేశ్వరాలయ పనులు

పనులు.. పరుగు!

ఇంద్రకీలాద్రిపై రూ.5.50 కోట్ల వ్యయంతో చేపట్టిన దుర్గామల్లేశ్వరాలయ అభివృద్ధి పనుల్లో వేగం పెరిగింది. సెప్టెంబరు 21 నుంచి 30 వరకు దసరా ఉత్సవాలు ఇంద్రకీలాద్రిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు దేవస్థానం అధికారులు సిద్ధమవుతున్నారు. మాస్టరు ప్లాను ప్రకారం మల్లేశ్వరాలయ పునఃనిర్మాణానికి రూ.4 కోట్లు కేటాయించారు. ఇప్పటికే మల్లేశ్వరాలయం చుట్టూ ఉన్న శాంతి కళ్యాణ మండపం, శంకరాచార్యుని మండపాలను తొలగించారు. మల్లేశ్వరాలయం చుట్టూ నూతన రాతి మండపం నిర్మించాలని నిర్ణయించి స్తంభాలను సిద్ధం చేశారు. వాటిని టవర్ క్రేన్ సహాయంతో మల్లేశ్వరాలయ ప్రాంగణానికి చేరుస్తారు. అందుకు గాను చుట్టూ ఉన్న ఇళ్లను కూడా తొలగించడంతో ఆలయ పునఃనిర్మాణ పనులకు మార్గం సుగమం అయ్యింది. దసరా ఉత్సవాల్లో ఘాట్ రోడ్డు మీదుగా దుర్గమ్మ



మల్లికార్జున మహామండపం పక్కన లిఫ్టు నిర్మాణ పనులు

దర్శనం చేసుకున్న భక్తులు మల్లేశ్వరుని దర్శనం చేసుకొని మెట్ల మార్గం, మల్లికార్జున మహా మండప మెట్ల మార్గంలో కనకదుర్గానగర్‌కు అనాదిగా చేరుతున్నారు. అయితే మల్లేశ్వరాలయ నిర్మాణ పనులు పూర్తి కావడానికి మరో ఏడాది సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. దుర్గమ్మ దర్శనం చేసుకున్న భక్తులు నటరాజస్వామి ఆలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్పటిక లింగాకారంలో ఉన్న మల్లేశ్వరుని దర్శనం చేసుకొని వెళ్లేలా ఈసారి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జాయింట్ సీపీ రమణకుమార్, డీసీపీ క్రాంతి రాణా దేవస్థానం అధికారులతో కలిసి ఇటీవల దసరా ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.

లిఫ్టుల కోసం నిర్మాణం పూర్తి

మల్లికార్జున మహా మండపం పక్కన నాలుగు హైపవర్ లిఫ్టులు రూ.1.50 కోట్ల వ్యయంతో దేవస్థానం అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ పనులు కూడా శరవేగంతో సాగుతున్నాయి. దసరా ఉత్సవాల నాటికి లిఫ్టుల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు ఉన్నారు. థాయిలాండ్ నుంచి నాలుగు హైపవర్ లిఫ్టులు నాలుగు కంటైనర్లలో తెప్పించారు. వాటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ఇప్పటికే ఏడు అంతస్తుల వరకు నిర్మాణం పూర్తి చేశారు. వాటిని ఏర్పాటు చేసి ట్రయల్ రన్ పూర్తి చేస్తే కాని దసరా ఉత్సవాల నాటికి అందుబాటులోకి రావు. లిఫ్టులను వృద్ధులు, వికలాంగులు, వీఐపీలకు వినియోగించాలని అధికారులు భావిస్తున్నారు. ఘాట్ రోడ్డు మార్గం నుంచి భక్తులు క్యూలైన్లో అమ్మవారి దర్శనం చేసుకొని మల్లికార్జున మహా మండప మార్గంలో కిందకు వస్తే ఎటువంటి తొక్కిసలాటకు తావు లేకుండా ఉంటుందని అధికారుల భావిస్తున్నారు. ఆ విధంగా చేస్తే.. దర్శనం చేసుకొని వచ్చిన వారు, లిఫ్టులు వినియోగించే వారు వేర్వేరుగా వెళ్లేలా ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. సమన్వయ కమిటీ సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



కంటైనర్‌లో వచ్చిన హైపవర్ లిఫ్టులు

ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి వేగవంతం

టవర్ క్రేన్‌తో మల్లేశ్వరాలయం నిర్మాణం

థాయ్‌లాండ్ నుంచి తెచ్చిన హైపవర్ లిఫ్టులు

దసరా ఉత్సవాలకు వడివడిగా అడుగులు

ఉత్సవాలకు ఆటంకం లేకుండా ఏర్పాట్లు

దసరా ఉత్సవాల నాటికి నాలుగు హైపవర్ లిఫ్టులు అందుబాటులోకి తీసుకువస్తాం. ప్రస్తుతం ఉన్న రెండు లిఫ్టులతో పాటు అదనంగా మరో నాలుగు లిఫ్టులు వస్తే భక్తులకు అధిక శ్రమ లేకుండా అమ్మవారి దర్శనం చేసుకునేందుకు వీలవుతుంది. మల్లేశ్వరాలయ అభివృద్ధి పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. రాతి మండప నిర్మాణం, మల్లేశ్వరాలయ గోపురానికి మరమ్మతులు చేయడానికి కొంత సమయం పడుతుంది. దసరా ఉత్సవాలకు ఆటంకం లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

- భాస్కర్, దుర్గగుడి ఈఈ

ప్రదక్షిణలు చేస్తానన్నాడు..
ఆభరణాలు ఎత్తుకెళ్లాడు..
అమ్మవారి ఆలయంలో చోరీ

కృష్ణలంక, న్యూస్‌టుడే: భక్తుడి రూపంలో ఆలయానికి వచ్చిన వ్యక్తి అమ్మవారి ఆభరణాలను తస్కరించి పరారైన ఘటన ఆదివారం ఉదయం రాణిగారితోట 16వ డివిజన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కరెంటు ఆఫీసు వెనుక వీధిలోని తమ్మినపోతురాజు వీధిలో కనకదుర్గమ్మ ఆలయం ఉంది. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ఉదయం ఆలయాన్ని తెరిచారు. 8గంటల సమయంలో సుమారు 6 అడుగుల



ఆలయంలో కనకదుర్గ అమ్మవారు



ఆలయం సమీపంలోని దుకాణంలో సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న పోలీసులు

ఎత్తున్న గుర్తు తెలియని వ్యక్తి వచ్చి అమ్మవారికి 11 ప్రదక్షిణలు చేస్తానని చెప్పాడు. అర్చకుడు సరేననగా ఆ వ్యక్తి తీర్థం ఇవ్వాల్సిందిగా కోరాడు. ప్రదక్షిణల అనంతరం ఇస్తాననడంతో ముందుగానే ఇమ్మనడంతో ఆ విధంగానే ఇచ్చారు. అతడు ప్రదక్షిణలు చేస్తున్న క్రమంలో వీధిలో సంబరం ఊరేగింపు వస్తుండటంతో అర్చకుడు ఆలయం వెలుపలకు వచ్చారు. కొద్దిసేపటికి ఆ గుర్తు తెలియని వ్యక్తి ఆలయం బయటకు వచ్చి ద్విచక్రవాహనంపై కంగారుగా వెళ్లిపోతుండటాన్ని గుర్తించారు. అనంతరం అర్చకుడు ఆలయం లోపలకు వెళ్లి చూడగా అమ్మవారికి అలంకరించిన బంగారు ఆభరణాలు కనిపించలేదు. ప్రదక్షిణాలు చేస్తానన్న వ్యక్తే ఆభరణాలను అపహరించినట్లుగా నిర్ధారించుకుని విషయాన్ని ఇరుగు పొరుగు వారికి చెప్పి రెండు ముక్కుపుడకలు, కొక్కెర, చెవిదిద్దులు, పాపిడి బిళ్ల, బొట్టు బిళ్లల మాయంపై కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బందితో చేరుకున్న సీఐ చంద్రశేఖర్‌లు ఆలయం వద్దకు వచ్చి అర్చకుడిని, స్థానికులను అడిగి వివరాలను సేకరించారు. పరిసరాల్లో నెలకొన్న సీసీ ఫుటేజీలను పరిశీలించి అపహరణకు పాల్పడిన వ్యక్తిని పాత నేరస్తుడిగా గుర్తించి ప్రత్యేక బృందాలతో గాలింపును చేపట్టారు. చోరీకి గురైన ఆభరణాలను మూడు కాసులుగా నిర్ధారించి కేసు నమోదు చేశారు.

ఏసీఏ క్రికెట్ టోర్నీకి వర్షం అంతరాయం

విజయవాడ క్రీడలు: ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభం కావాల్సిన క్వాడ్రాంగులర్ ఏసీఏ క్రికెట్ టోర్నీకి వర్షంతో అంతరాయం ఏర్పడింది. శనివారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ఔట్ ఫీల్డ్ మ్యాచ్ నిర్వహణకు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌లు నిలిపివేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.

‘ఊదారంగు కలలు’ పుస్తకావిష్కరణ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమరావతి సాహితీమిత్రులు సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేట 2/1లోని ఎస్‌హెచ్‌వో సమావేశ మందిరంలో ఆదివారం ‘ఊదారంగు కలలు’ అనే పుస్తకావిష్కరణ జరిగింది. విజయచంద్ర రచించిన ఈ పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతులు చేసే నిజమైన నిర్మాణాత్మక కార్యాచరణతో ఉన్న ప్రతిపక్షం లాగా ప్రతి కవి తన కవిత్వాన్ని సమాజ శ్రేయస్సు కోసం రాయగలగాలన్నారు. విజయచంద్ర చక్కని శైలిలో సామాజిక చైతన్యం దిశగా కవిత్వం రాయటం ప్రశంసనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కవిత్వం సరళంగా, భావయుక్తంగా ఉంటూ సమాజాన్ని ముందుకు నడిపించే తాత్వికతతో ఉండాలన్నారు. సభలో విశాఖపట్నం ఆకాశవాణి కేంద్రం సహాయ సంచాలకుడు రొక్కం కామేశ్వరరావు మాట్లాడుతూ గిరిజనుల ఆవేదనలు, సామాన్యుల ఆకాంక్షల నేపథ్యంలో అభ్యుదయ భావాలతో కవిత్వం రాయటం ప్రశంసనీయమన్నారు. డాక్టర్ నూతక్కి సతీష్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. గజల్ రచయిత్రి డాక్టర్ ఎన్.బి.డి.శ్యామల శ్రమ, కృషి, ఆదర్శం, ఆకాంక్షల నేపథ్యంలో ఉన్న గజల్స్‌ను వినిపించి ప్రశంసలందుకున్నారు. అమరావతి సాహితీ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ రావి రంగారావు నాకు నచ్చిన కవితలు శీర్షికను నిర్వహించారు. పలువురు కవులు, కవయిత్రులు కవిత్వాన్ని వినిపించారు.



ఊదారంగు కలలు పుస్తకావిష్కరణలో కవులు



- ఖాతాదారులకు టోకరా వేస్తున్న మోసగాళ్లు
- 19 నెలల్లో రూ.19.17 లక్షలు
- ఓటీపీ తరహా నేరాలే అధికం
- నగరంలో పెరుగుతున్న బ్యాంకింగ్ మోసాలు
- అవగాహన, అప్రమత్తతతోనే నివారణ




నమ్మితే.. అంతే..!

ఈనాడు - అమరావతి

రోజు రోజుకు పెరుగుతున్న ఆర్థిక అవసరాల దృష్ట్యా ఇటీవల కాలంలో ఖాతాలు ప్రారంభించే వారి సంఖ్య నానాటికీ అధికమవుతోంది. దాదాపు ప్రతి ఒక్కరికీ రెండు, మూడు బ్యాంకు ఖాతాలు సర్వసాధారణమయ్యాయి. డెబిట్, క్రెడిట్ కార్డుల వినియోగం సైతం బాగా పెరిగింది. బ్యాంకులకు వెళ్లే అవసరం లేకుండానే అంతర్జాలం, మొబైళ్లలో లావాదేవీలు చేసేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది. దీంతో పాటే వ్యక్తిగత సమాచారానికి కూడా భద్రత కొరవడుతోంది. ఫలితంగా బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమాచారం తస్కరణకు గురవుతోంది. దీని వల్ల ఖాతాల నుంచి అక్రమార్కులు డబ్బును మాయం చేస్తున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. నిలువునా ముంచే ముఠాలు తయారయ్యాయి. విద్యా కేంద్రంగా ఎదిగి.. ఇప్పుడిప్పుడే మహానగరంగా రూపుదిద్దుకుంటున్న విజయవాడలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయి.

వల వేసి ముంచుతారు ఇలా..

బ్యాంకు ఖాతాదారులను లక్ష్యంగా చేసుకుని అక్రమార్కులు ప్రధానంగా రెండు రకాలుగా మోసం చేస్తున్నారు. ఓటీపీ (ఒన్ టైమ్ పాస్‌వర్డ్) సాయంతో ఖాతాలోని నగదు బదిలీ చేయడంతో పాటు, ఓటీపీ అవసరం లేకుండానే డబ్బును మాయం చేస్తున్నారు. ఏమాత్రం అప్రమత్తంగా లేకుంటే కష్టార్జితాన్ని పోగొట్టుకున్నట్లే. ఓటీపీ తరహా నేరాలే ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి మోసాలకు పాల్పడేవారు తొలుత ఖాతాదారులకు సంబంధించిన పలు అంశాలను వివిధ మార్గాల్లో సేకరిస్తారు.



సంబంధిత బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని పరిచయం చేసుకుంటారు. ఖాతాదారులకు సంబంధించిన కొన్ని విషయాలను చెబుతారు. నిజంగా బ్యాంకు నుంచే ఫోన్ వచ్చిందన్న రీతిలో నమ్మిస్తారు. సమాచారాన్ని ఆ వ్యక్తి నుంచే సేకరిస్తారు.

కార్డు గడువు పూర్తి అయిందని, రెన్యువల్ చేయాలని, కార్డు బ్లాక్ అయిందని, దాన్ని ఆధార్‌కు అనుసంధానం చేయాలని, ఖాతా వివరాలను సరిచూడాలని, క్రెడిట్ కార్డు రుణ పరిమితి పెంచుతామని, రివార్డ్ పాయింట్లు వచ్చాయని.. వాటితో ఏదైనా వస్తువు కొనుగోలు చేయొచ్చని తదితర కారణాలు చెబుతూ ఎర వేస్తారు.

ఇందుకు గాను మీ ఫోన్‌కు ఓటీపీ వస్తుందని, దాన్ని తమకు చెబితే చాలని నమ్మబలుకుతారు. ఓటీపీ సాయంతో బ్యాంకు ఖాతా నుంచి తమ వ్యాలెట్లకు డబ్బును బదిలీ చేసుకుంటారు. తర్వాత ఆ మొత్తాన్ని తమ ఖాతాలకు మళ్లించి ఏటీఎంల ద్వారా డ్రా చేస్తారు. లేదా ఆన్‌లైన్‌లో వివిధ వస్తువులు కొనుగోలు చేస్తారు.

ఓటీపీ అవసరం లేకుండా చేసే నేరాలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయి. ఏటీఎంల వద్ద డబ్బు డ్రా చేసుకునే వారిలో వరుసలో నిలబడతారు. ఖాతాదారుల డెబిట్ కార్డు, సీవీవీ నెంబరు, గడువు తేదీని గుర్తు పెట్టుకుంటారు. పిన్ నెంబరు నొక్కేటప్పుడు గమనిస్తుంటారు. ఆన్‌లైన్‌లో కొన్ని బ్యాంకులకు సంబంధించిన కార్డులకు ఓటీపీ అవసరం లేదు. దీంతో పలు వెబ్‌సైట్లలో షాపింగ్ చేయడంతో పాటు, ఆ ఖాతాల నుంచి తమ వ్యాలెట్లకు డబ్బును మళ్లించుకుంటారు.

కష్టపడి పైసా పైసా కూడబెట్టుకున్న సొమ్మును కేటుగాళ్లు సునాయాసంగా కొట్టేస్తున్నారు. మోసపోతున్న వారి జాబితాలో ఉన్నత ఉద్యోగులు, విద్యావంతులే ఉండటం గమనార్హం. ఈ తరహా మోసాలపై ఇటీవల ఆర్బీఐ స్పందించింది. పాక్షికంగా కొన్ని రక్షణ చర్యలు చేపట్టింది.

పక్కాగా వ్యూహరచన

సంబంధిత వ్యక్తి ఖాతా వివరాలు, డెబిట్, క్రెడిట్ కార్డు నెంబరు, వాటి గడువు తేదీ, తదితర వాటిని గుట్టుగా తీసుకుంటారు. సాధారణంగా బ్యాంకులు వివిధ అవసరాల కోసం పొరుగు సేవల పద్ధతిలో మూడో పక్షం సహాయాన్ని తీసుకుంటుంది. సరిగ్గా.. ఇదే అక్రమార్కులకు వరంగా మారుతోంది. పొరుగు సేవల ఏజెన్సీ నుంచి ఖాతాదారులకు సంబంధించిన సమాచారాన్ని డబ్బుతో ఎరవేసి కొనుగోలు చేస్తారు.

దీని కోసం మూడు, నాలుగు బృందాలుగా ఏర్పడి తమ పనిని పకడ్బందీగా కానిచ్చేస్తారు. ఒక బృందం.. ఖాతాలకు సంబంధించిన విషయాలను సేకరిస్తారు. రెండో బృందం.. తప్పుడు చిరునామాలతో వివిధ టెలికాం ఆపరేటర్లకు చెందిన సిమ్‌కార్డులను సంపాదిస్తారు. వాటి ఆధారంగా పేటీఎం, ఎస్‌బీఐ బడ్డీ, ఆక్సిజన్, ఎయిర్ టెల్ మనీ, వోడా ఎం పైసా తదితర వ్యాలెట్లను తెరుస్తారు.

మూడో బృందం.. దేశంలోని మారుమూల ప్రాంతాలైన ఈశాన్య రాష్ట్రాలు, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలైన కశ్మీర్, కార్గిల్, పోలీసులు వెళ్లలేని మావోయిస్టు ప్రాంతాల్లోని బ్యాంకుల్లో అమాయకులైన కొందరికి డబ్బులిచ్చి ఖాతాలు తెరిపిస్తుంది. ఏటీఎం కార్డులను మాత్రం తమ వద్ద ఉంచుకుంటారు.

నాలుగో బృందం.. పెద్ద సంస్థలకు ఏమాత్రం తీసిపోని చందంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగులతో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇక్కడి నుంచే అసలు కథ మొదలవుతుంది. వీరు ఖాతాదారులకు ఫోన్ చేసి బ్యాంకు సిబ్బందిగా పరిచయం చేసుకుని వివరాలు రాబడతారు.

ఈ విధమైన నేరాలు ఎక్కువగా జార్ఖండ్‌లోని జామ్‌తారా, దిల్లీలోని నోయిడా, తదితర ప్రాంతాల నుంచి జరుగుతున్నాయి. ఎక్కువగా జామ్‌తారా నుంచే సాగుతున్నాయి. ఇది మావోయిస్టు ప్రాంతం కావడంతో.. అటు వైపు వెళ్లేందుకు పోలీసులు కూడా సాహసించరు. ఇదే వారికి అనుకూలంగా మారింది. ఇక్కడి నుంచి 54, నోయిడా నుంచి 22, విజయవాడ నుంచి 5, అమెరికా నుంచి 4, బెంగళూరు నుంచి 3, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కశ్మీర్, పుణె తదితర ప్రాంతాల నుంచి 9 జరిగాయని నగర పోలీసులు గుర్తించారు. మోసపోయిన కేసుల్లో అత్యధికంగా 83 మంది విద్యావంతులు కావడం విశేషం. వీరిలో వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వైద్య విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, గృహిణులు, ఉపాధ్యాయులు, పోలీసులు, న్యాయవాదులు, తదితరులు ఉన్నారు. తర్వాత.. పాక్షిక అక్షరాస్యులు 12 మంది, నిరక్షరాస్యులు ఇద్దరు ఉన్నారు.

70 శాతం సొమ్ము రికవరీ



బ్యాంకింగు మోసాలు నానాటికీ అధికమవుతుండడంతో నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ గత ఏడాది జనవరిలో ప్రత్యేకంగా సైబర్ సెల్‌ను ఏర్పాటు చేశారు. నగర కమిషనరేట్ పరిధిలోని వివిధ స్టేషన్లలో ఎక్కువగా సైబర్ కేసులు నమోదవుతున్నాయి. సంబంధిత స్టేషన్ల నుంచి విచారణ నిమిత్తం ఈ విభాగానికి కేసులు బదిలీ అవుతాయి. అనంతరం పరిశోధన మొదలవుతుంది. సంబంధిత బ్యాంకు నుంచి వివరాలు సేకరిస్తారు. ఖాతా నుంచి సొమ్మును ఎక్కడికి మళ్లించారో పసిగడతారు. సంబంధిత వ్యాలెట్లు, బ్యాంకు అధికారులకు వర్తమానం పంపి వెనక్కి వచ్చేలా చేస్తున్నారు. రికవరీ విషయంలో బెజవాడ సైబర్‌సెల్ పోలీసులు గణనీయమైన పురోగతి సాధించారు.

ఇప్పటి వరకు 19 నెలల్లో దాదాపు ఓటీపీ, ఓటీపీ సంబంధం లేని కేసులు 97 నమోదయ్యాయి. దాదాపు రూ.19.17 లక్షల సొమ్ము పోగా.. ఇప్పటి వరకు 70.52 శాతం అంటే.. రూ. 13.52 లక్షల మొత్తాన్ని తిరిగి పోగొట్టుకున్న వారికి ఇప్పించగలిగారు.

ఇలా చేయాలి

సొమ్ము పోయిన వెంటనే స్పందించాలి. 72 గంటల్లో పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయాలి. లేని పక్షంలో తిరిగి రాబట్టడం కష్టంతో కూడుకున్న పని. తమ కార్డుకు అంతర్జాతీయ వినియోగ ఆప్షన్ ఉంటే.. దాన్ని కచ్చితంగా బ్యాంకు వారితో మాట్లాడి ఆపేయించాలి. విదేశాలకు వెళ్లే వారు మాత్రమే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి. విజయవాడలోని ఓ బ్యాంకులో పనిచేసే ఉన్నతాధికారికి క్రెడిట్ కార్డు ఉంది. ఇటీవల ఆయనకు తెలియకుండానే గూగుల్ సర్వీస్ ద్వారా రూ.6,412 నగదు బదిలీ అయింది. ఈ తరహా మోసాలకు ఓటీపీ అవసరం లేదు. విదేశాల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతుంటారు. వీరిని పట్టుకోవడం కష్టం.

ఏమరుపాటు తగదు



బ్యాంకులు ఎట్టి పరిస్థితుల్లో ఖాతాదారుడి కార్డు నెంబరు, సీవీవీ, ఓటీపీ వివరాలు అడగవు. ఇలా అడుగుతున్నారంటే కచ్చితంగా మోసగాళ్లు అని గుర్తుపెట్టుకోవాలి.

అనుమానం వస్తే సంబంధిత బ్యాంకు శాఖకు వెళ్లి అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలి. అపరిచిత వ్యక్తులతో వివరాలు పంచుకోవడం శ్రేయస్కరం కాదు.

ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించదలిస్తే మీ సొంత కంప్యూటర్, మొబైల్ నుంచి చేయడం మంచిది. ఇంటర్నెట్ సెంటర్లలో వీటికి దూరంగా ఉండాలి. ఈ కంప్యూటర్లలో రక్షణ ఉండదు. వివిధ గూఢచార మాల్‌వేర్లు ఉంటాయి.

అధిక రక్షణ ఉన్న, అధీకృత వెబ్‌సైట్ల నుంచే ఆన్‌లైన్ లావాదేవీలు, కొనుగోళ్లు చేయాలి.

డెబిట్, క్రెడిట్ కార్డులపై పిన్ నెంబరు రాయకూడదు. కార్డు పోయిన సందర్భంలో ఇది దుర్వినియోగం అవుతుంది.

వివిధ వెబ్‌సైట్లలోని అనుమానిత లింక్‌లలో మీ ఖాతాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయకూడదు.

అవగాహన చాలా ముఖ్యం

బ్యాంకింగ్ కార్యకలాపాలపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన చాలా ముఖ్యం. ఇటీవల కాలంలో ఈ తరహా నేరాలు బాగా పెరిగాయి. నిరక్షరాస్యులతో పాటు చదువుకున్న వారు తేలిగ్గా మోసపోతున్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌కు స్పందించకూడదు. బ్యాంకింగుకు సంబంధించిన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు వెల్లడించకూడదు. ఘటన జరిగిన వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. దీని వల్ల చాలా సందర్భాల్లో పోయిన డబ్బు వెనక్కు వచ్చే అవకాశం ఉంది.

- గౌతం సవాంగ్, పోలీస్ కమిషనర్, విజయవాడ

24 గంటలు.. 24 మందికి పాముకాటు





ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతుండడంతో కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతంలో పాముకాటు సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం సాయంత్రం 5 గంటల మధ్య మొత్తం 24 మంది పాము కాటుకు గురై ఆసుపత్రిలో చేరారు. వారికి వెంటనే యాంటి స్నేక్ వీనమ్ ఇంజక్షన్లు చేసి, చికిత్స చేస్తున్నామని డాక్టర్ బోగాధి హర్ష చెప్పారు. శనివారం సాయంత్రం ముగ్గురు మహిళలు, ఐదుగురు పురుషులు ఆసుపత్రిలో చేరగా, ఆదివారం నలుగురు మహిళలు, 11 మంది పురుషులు పొలాల వద్ద పాముకాటుకు గురై ఆసుపత్రిలో చేరారు. మరో పదేళ్ల బాలుడికి కూడా ఇంటి వద్ద పాము కరవడంతో ఆసుపత్రిలో చేరి చికిత్సపొందుతున్నారు. 24 గంటల్లో 24 మంది పాము కాటుకు గురై ఆసుపత్రిలో చేరడం గతంలో ఎప్పుడూ జరగలేదని ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది చెప్పారు. పాముల నివారణకు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు, కూలీలు కోరుతున్నారు.

కళాంజలిలో వానాకాలం డిజైనర్ కలెక్షన్స్



పాస్టల్ పింక్ షర్ట్, బూటీ ఎంబ్రాయిడరీతో ఎంతో స్టైల్‌గా ఉంది.



లెనిన్ షర్ట్ బీడ్ వర్క్, ఫ్లోరల్ ఎంబ్రాయిడరీతో ట్రెండీగా ఉంది. డెనిమ్స్ మీద ధరించేందుకు అనువుగా ఉంటుంది. లేత ఆకుపచ్చ, గులాబీ రంగుల్లో అందుబాటులో ఉన్నాయి.
వివరాలకు www.kalanjali.com,
www.facebook.com/kalanjaliworld

అందుబాటు ధరల్లో మహిళలు, చిన్నారుల కోసం డిజైనర్ వస్త్రశ్రేణిని తీసుకొచ్చింది కళాంజలి. వానాకాలంలో ధరించేందుకు అనువైన నూతన వస్త్రాలను పరిచయం చేసింది. ప్రకృతి స్ఫూర్తితో పక్షులు, పువ్వుల ఎంబ్రాయిడరీ, ప్రింట్స్‌తో పెటిట్ బ్లాసమ్ కలెక్షన్స్ సరికొత్తగా ఉన్నాయి. – ఈనాడు, హైదరాబాద్

క్రీడా స్ఫూర్తితో పోటీ పడాలి

జిల్లా ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తితో తలపడాలని డీఎస్పీ సీహెచ్‌లక్ష్మీపతి పేర్కొన్నారు. జిల్లా బాక్సింగ్ సంఘం ఆధ్వర్యంలో రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా కాలం తర్వాత జిల్లాలో బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి అర్జా పాండురంగారావు మాట్లాడుతూ క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేసే ప్రతి సంఘానికి తమ ప్రోత్సాహం ఉంటుందని చెప్పారు. పల్లెటూరు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జొన్న రాజేష్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభగల విద్యార్థులను విద్య, క్రీడల్లో ఆర్థిక సాయం అందించి ప్రోత్సహిస్తామన్నారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మండె కిరణ్‌కుమార్, రాష్ట్ర ఆత్యాపాత్యా సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్డీప్రసాద్, జిల్లా బాక్సింగ్ సంఘం కార్యదర్శి వైవీఎస్ ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి డీఎస్పీ సీహెచ్‌లక్ష్మీపతి బౌట్‌ను ప్రారంభించారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సీహెచ్ లక్ష్మీపతి

జ్ఞాపకశక్తి పెరుగుదలకు దోహదం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జ్ఞాపకశక్తి పెరుగుదలకు చదరంగ క్రీడ దోహదపడుతుందని రాష్ట్ర టాక్స్ (విజయవాడ-1 డివిజన్) డిప్యూటీ కమిషనర్ సీహెచ్‌సీ వీరవికాంత్ పేర్కొన్నారు. బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలోని అమలి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-15 చదరంగ టోర్నీ ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. జిల్లా చదరంగ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, బెజవాడ చెస్ అకాడమీ అధ్యక్షుడు బడే వెంకట్, కార్యదర్శి బచ్చు మురళీకృష్ణ, అకాడమీ కోచ్ ఎస్.కృష్ణచైతన్య, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

22న సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక

క్రీడావని

విజయవాడ క్రీడలు: జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న విజయవాడ పాయకాపురంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్‌లో జిల్లా సబ్ జూనియర్ (అండర్-15) బాలబాలికల సాఫ్ట్‌బాల్ జట్లను ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి కాకర్ల శ్రీనివాసరావు తెలిపారు. జనవరి 1, 2002 తర్వాత జన్మించిన క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్ కార్డు, మూడు పాస్ పోర్టు సైజు ఫొటోలతో ఈ నెల 22న మధ్యాహ్నం 2 గంటలకు హాజరవ్వాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల ఒకటి నుంచి మూడు రోజుల పాటు ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు.

జిల్లా అండర్-15 చదరంగ టోర్నీ విజేత హరీష్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం అమలి స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-15 చదరంగ టోర్నీలో ఎన్.హరీష్ విజేతగా నిలిచాడు. టోర్నీలో మొత్తం అయిదు రౌండ్ల పాటు నిర్వహించగా.. ఎన్.హరీష్, వి.అభిరామ్, టి.గ్రీష్మిక, ఎన్.భరత్‌సాయి, శరత్‌లు అయిదు పాయింట్లు సాధించి సమానంగా నిలిచారు. బుచ్ హోల్డ్ పద్ధతిలో ప్రోగ్రెసివ్ స్కోర్ ఆధారంగా వరుసగా తొలి అయిదు స్థానాల్లో నిలిచారు. వీరితో పాటు అండర్-7, 9, 11, 13 కేటగిరీల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. కార్యక్రమంలో బెజవాడ చెస్ అకాడమీ అధ్యక్షుడు బడే వెంకట్, కార్యదర్శి బచ్చు మురళీకృష్ణ, కోచ్ సూరిశెట్టి కృష్ణచైతన్య పాల్గొన్నారు.



ట్రోఫీలు సాధించిన క్రీడాకారులతో అతిథులు

రాష్ట్ర స్థాయి సీనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌కు జిల్లా స్విమ్మర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో వచ్చే నెల 10వ తేదీన నిర్వహించే 3వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లోపాల్గొనే జిల్లా జట్టును ఆదివారం గాంధీనగర్‌లోని సర్ విజ్జి నగరపాలక సంస్థ ఈత కొలనులో ఎంపిక చేశారు. జిల్లా ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ గల స్విమ్మర్లను ఎంపిక చేశామని ఆ సంఘం కార్యదర్శి ఐ.రమేష్ తెలిపారు. సీనియర్ బాలుర విభాగంలో ఎం.లోహిత్, ఎం.వాసురామ్, ఎన్ఎన్‌డీఎస్ మణిదీప్, పి.నాగేశ్వరరావు, కె.యోవరాజ్, ఐఎస్‌వీరాఘవ, వి.రాజేష్, జేఎస్‌శరశ్చంద్ర పాణి, బి.రవీంద్ర సాయినాథ్, ఆర్.గౌతమ్, జె.సైదులు, పి.ప్రవీన్‌బాబు, కె.సాయికాళి, బాలికల విభాగంలో ఆర్.ప్రవల్లిక, వి.సాయిశ్రీ, జ్ఞానేశ్వరి, వి.సాయిప్రియ, సుందరమూర్తి కీర్తనలు ఎంపికయ్యారు.



ఎంపికైన స్విమ్మర్లు

చారిత్రాత్మకం విజయపుర డిక్లరేషన్



మాట్లాడుతున్న బొలిశెట్టి సత్యనారాయణ

గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: కరవు, వరదలు లేని భారతదేశం కోసం ఇటీవల విజయపురలో మూడు రోజుల పాటు జరిగిన జాతీయ సభల్లో చారిత్రాత్మక విజయపుర డిక్లరేషన్‌ను రూపొందించినట్లు జలబిరాద్రి జాతీయ సమన్వయకర్త బొలిశెట్టి సత్యనాయణ తెలిపారు. ఆదివారం గాంధీనగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డిక్లరేషన్‌లోని ప్రధాన అంశాలను వివరించారు. నదీ పరీవాహక దాని పునాదులు మొత్తాన్ని కలిపి ఒక నీటిని పంచుకునే అంశంగా కాకుండా ఒక సహజ జీవన వనరుగా పరిగణించాలని, జాతీయ నీటి పరిజ్ఞానం మిషన్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా నీటి పరిజ్ఞానాన్ని విద్యార్థులు, రైతులు, నీటి వినియోగదారులకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నదులను కాలుష్యాల బారి నుంచి కాపాడడం, ఆక్రమణులు తొలగించి నదులకు స్వాతంత్ర్య కల్పించడం ద్వారా నదీ జీవ సమతుల్యతను కాపాడడం, ప్రజా భాగస్వామ్యంతో ప్రజా నదీ చట్టం ద్వారా నీటి హక్కుల రూపకల్పన నీటి సద్వియోగాన్ని అమలు చేయడం, నదీ పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాలు, పట్టణాలు శాస్త్రవేత్తలతో నదీ పార్లమెంటు ఏర్పాటు చేసుకొని తద్వారా జల స్వాతంత్ర్య సాధించాలని తీర్మానంచినట్లు చెప్పారు. బీజాపూర్‌లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో 29 రాష్ట్రాలు 7 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి జల సంరక్షకులు, జలవిజ్ఞాన వేత్తలు, భూగర్భ నిపుణులు, శాస్త్రవేత్తలు, ఆర్థిక నిపుణులు పాల్గొన్నట్లు తెలిపారు. సమావేశంలో జలబిరాద్రి అమరావతి సమన్వయకర్త అనుమోలు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

'ఆ చట్టాన్ని రద్దు చేయాలి'

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే : ఏపీ సెల్ఫ్ ఇండిపెండెంట్ ఎడ్యుకేషనల్ యాక్టు-2017ను తక్షణమే రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఉదయం హనుమాన్‌పేట సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యను నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేస్తోందని, క్లస్టరైజేషన్, రేషనలైజేషన్‌ల పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను మూసివేస్తోందన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్‌గా ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, అధ్యక్షులు పున్నం అనిల్, సహాయ కార్యదర్శి ఆవుల గోపినాథ్, గరికె అఖిల్, శ్రీను, ఉప్పులూరి అరుణ్, మల్లేష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబ్బారావు

గన్నవరం

నేటి నుంచి మండల ధ్యాన యజ్ఞం

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రామవరప్పాడులోని రాజుల బజార్‌లో అక్షయ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఈ నెల 21వ తేదీ నుంచి 41 రోజుల పాటు మండల ధ్యాన యజ్ఞం జరుగుతుందని నిర్వాహకులు, మాజీ సర్పంచి నరసరాజు రాజు తెలిపారు. రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు ధ్యాన తరగతులతోపాటు సీనియర్ పిరమిడ్ మాస్టర్ల సందేశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఎవరైనా హాజరు కావచ్చని ఇతర వివరాలకు 94414 94777, 98857 30895 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

ఉంగుటూరు: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో రాయితీ రుణాల కోసం ఈ నెల 22వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌ల రుణాలకు అభ్యర్థులను గుర్తించేందుకు ఎంపిక కమిటీని నియమించినట్లు చెప్పారు. 22వ తేదీ ఉదయం 10 గంటలకు బీసీ అభ్యర్థులు, 23వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎస్సీ, ఎస్టీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని వివరించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజరుకావాలని ఆయన సూచించారు.

ఘనంగా గంగానమ్మ జాతర



గంగానమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మండలంలోని మూడు గ్రామాల్లో ఆదివారం భక్తులు గంగానమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఆముదాలపల్లి, నాగవరపాడు, గారపాడు గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వ్యవసాయ పనులు పూర్తయ్యాక జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు చెప్పారు. భక్తులు కోలాహలంగా గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగారు. విచిత్ర వేషధారణలు అలరించాయి.

సాయిగీతా మందిరంలో వార్షికోత్సవం



బిక్షాటన చేస్తున్న భక్తులు

ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : ఎనికేపాడు కేవీఆర్‌కాలనీలోని సాయి గీతా మందిర 13వ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి సాధించాలని కోరుతూ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం భిక్షాటన, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. షిర్డీ తరహాలో ప్రతిరోజు హారతులు, అభిషేకాలు, అర్చనలు, శుద్ధ ఏకాదశి రోజున అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ నెల 23వ తేదీన అన్నసమాధారన ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సినిమాలు

గన్నవరంలో శ్రీవెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

శాంతి : జయజానకి నాయక

జంక్షన్‌లో కె.ఎస్.టాకీసు : జయజానకి నాయక

కృష్ణా: నేనే రాజు నేనే మంత్రి

అభివృద్ధికి ఆమడ దూరం!

వర్షం వస్తే కాలు కదపలేరు
మూతపడిన నీటి శుద్ధి కేంద్రం
ఇబ్బందుల్లో నాగవరపాడు ప్రజలు



నడవటానికి వీలులేని యాదవ బజారు



బురదకయ్యగా మారిన వెలమల బజారు

నాగవరపాడు(ఉంగుటూరు), న్యూస్‌టుడే

మండలంలో నాగవరపాడు గ్రామంలో సమస్యలు తిష్టవేశాయి. అంతర్గత రోడ్లు అభివృద్ధికి నోచుకోక చాలా దారుణంగా తయారయ్యాయి. సుమారు 1200 జనాభా గల ఈ గ్రామంలో.. వర్షం వస్తే ఇంట్లోంచి బయటకు రాలేని దుస్థితి. వెలమల బజారు, యాదవ బజారుతో పాటు ముస్లిం వీధుల్లోని అంతర్గత దారులు శిథిలమయ్యాయి. పెద్దపెద్ద గోతులు పడ్డాయి. వాటిల్లో మురుగునీరు నిల్వ ఉంటోంది. వర్షం వచ్చి ఆగిపోయిన వారం రోజుల వరకు బురద ఉంటోంది. నడవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకు బజారు సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేశారు. కొందరు డ్రైనేజి పూడ్చివేసి పశువ్యర్థాలు వేస్తున్నారు. ఫలితంగా మురుగు నీటిపారుదల వ్యవస్థ స్తంభించి రోడ్డుపైనే పారుతోంది. అంటురోగాలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అంతర్గత దారుల గోతుల్లో కనీసం రబ్బీసైనా వేయాలని ప్రజా ప్రతినిధులకు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. రాత్రివేళల్లో చిన్నపిల్లలు, వృద్ధులు ఆయా గోతుల్లో పడిపోతు గాయపడుతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు

నాగరపాడు గ్రామంలో గతంలో బ్రాహ్మణులు ఎక్కువగా ఉండేవారు. వారంతా ఇప్పుడు విజయవాడలో స్థిరపడగా మరికొంతమంది ఇతర ప్రదేశాల్లో ఉంటున్నారు. వారికి సంబంధించిన ఖాళీ స్థలాలు చాలా ఉన్నాయి. వారు పట్టించుకోకపోవటంతో పిచ్చిమొక్కలు పెరిగి అడవిలా తయారైయ్యాయి. అవి లోతట్టు ప్రాంతంలో ఉండటం వల్ల వర్షపునీరు చేరి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు తెలిపారు. ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు ఉండటం వల్ల విష పురుగులు తిరగుతున్నాయని, విద్యుత్తు లేని సమయంలో బయటకు రావడం లేదని చెబుతున్నారు.

నీటి శుద్ధి కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలి..



నాగవరపాడు గ్రామంలో 2008వ సంవత్సరంలో స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు నీటి శుద్ధి కేంద్రం నిర్మించారు. ఏడాదిన్నర కాలంలోనే మూత పడింది. ఫలితంగా తాగునీటి కోసం ప్రజలు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇటు ఉంగుటూరు, అటు వెల్దిపాడు బోర్‌వాటర్ తెచ్చుకుంటున్నారు. వాహనాలు ఉన్నవారు పక్క గ్రామాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు. లేనివారు చెరువులో నీరే తాగుతున్నటుదావేదన వ్యక్తంచేస్తున్నారు. నీటి శుద్ధి కేంద్రాన్ని బాగు చేయించాలని అధికారులకు చెప్పినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. నేరుగా చెరువులోంచి ట్యాంక్‌కు వచ్చిన నీరు పైప్‌లైన్ ద్వారా గ్రామంలోకి వస్తుందని, ఆ నీరు తాగితే రోగాలు వస్తాయని కొంతమంది ఆందోళన చెందుతున్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేశాం

మా గ్రామంలో అంతర్గత రోడ్ల సమస్య ఉన్న మాట వాస్తమమే. రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీ సహకారంతో ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిధులు వస్తాయని భావిస్తున్నాం. నీటిశుద్ధి కేంద్రాన్ని బాగుచేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డ్రైనేజీల్లో పూడిక తీయిస్తాం. దారుల్లో వ్యర్థాలు వేసేవారికి నోటీసులు పంపి, వాటిని తొలగిస్తాం. గ్రామం మధ్యలో ఖాళీ స్థలాలున్న వారికి నోటీసులు ఇస్తాం. పిచ్చిమొక్కలు తొలగించి స్థలాలు మెరక చేసుకోవాలని చెబుతాం.

- ధనలక్ష్మి, సర్పంచి



ట్యాంక్ బజారులో రోడ్డుపైనే మురుగు

ఐటీ యుగానికి మూలపురుషుడు రాజీవ్

హనుమాన్‌జంక్షన్, గన్నవరం, న్యూస్‌టుడే : భారతదేశంలో ఐటీ యుగానికి పునాదులు వేసి దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని బాపులపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతల శివ అప్పారావు అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండు వద్ద మాజీ ప్రధాని రాజీవ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పారావుతోపాటు నాయకులు చలమలశెట్టి రమేష్, సుంకర సుభాస్ చంద్రబోస్, వల్లభనేని త్రివేది, వేగిరెడ్డి బాలాజీ, తవ్వా మూర్తి, మట్టా వరసాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గన్నవరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కె.మల్లికార్జున, అప్పయ్య, పోగోలు సురేష్, సుంకర వీరభద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు.



హనుమాన్‌జంక్షన్‌లో రాజీవ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గన్నవరంలో..

గన్నవరం

ట్రిపుల్‌ఐటీలో శ్రమదానం

నూజివీడు రూరల్: నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో వంద మంది కార్యకర్తలతో ఆదివారం స్వచ్ఛ ఆర్‌జీయూకేటీ కార్యక్రమం నిర్వహించారు. నివాస ప్రాంతాలు, బ్యాంకు, ఆసుపత్రి, తదితర ప్రదేశాల్లోని పిచ్చిమొక్కలు, చెత్తను విద్యార్థులు తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమ అధికారి అక్కినేని సత్యశ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ల్యాబ్ అసిస్టెంట్ జి.శ్యామ్.. 50 గులాబీ మొక్కలు ఇస్తామని చెప్పారు.

వ్యయం రూ.కోటి..

నాణ్యతే ఓటి!

ప్రారంభం కాకుండానే ధ్వంసం తీసికట్టుగా ప్రమాణాలు

అంపాపురం- బండారుగూడెం రహదారి దుస్థితి



చిద్రమైన రహదారి

అంపాపురం, బండారుగూడెం (హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే

రెండు గ్రామాల మధ్య అనుసంధానాన్ని మరింత చేరువ చేసే రహదారిది. ఇరు ప్రాంతాల్లోని రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే మార్గమిది. దీనిని అభివృద్ధి చేసి రాకపోకల్ని మరింత సులభతరంగా మార్చేందుకు పలువురు ప్రజాప్రతినిధులు ఎంతగానో ప్రయత్నించారు. ఫలితంగా రూ.కోటికు పైగా నిధులు మంజూరయ్యాయి. ఇంకేముంది రహదారికి మహర్దశ పట్టినట్లేనని అంతా భావించారు. తీరా చూస్తే కనీసం ప్రారంభానికి సైతం నోచుకోకుండానే పలుచోట్ల రహదారి దెబ్బతినిపోయింది. నాణ్యతా ప్రమాణాల తీరుని ప్రశ్నార్థకం చేస్తూ బీటలు వారి కుంగిపోయింది. నాణ్యత విషయంలో నిక్కచ్చిగా ఉండాల్సిన అధికారులు, కనీసం ఫిర్యాదు చేసినా స్పందించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు.

ఇదీ కథ

పని : బాపులపాడు మండలం అంపాపురం నుంచి బండారుగూడెంకు వెళ్లే మార్గాన్ని తారు (బి.టి) రహదారిగా అభివృద్ధి చేయడం.

ఎంత మేర : మొత్తం 4.75 కి.మీ పొడవు.

అంచనా వ్యయం : రూ.1.30 కోట్లు

గ్రాంటు : ఆర్.డి.ఎఫ్

ఇలా మొదలైంది

గతేడాది ద్వితీయార్థంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రహదారి నిర్మాణానికి బండారుగూడెం వద్ద భూమి పూజ చేశారు.

విజయవాడకు చెందిన 4బి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టెండరు ద్వారా పనులు దక్కించుకుంది.

పంచాయతీరాజ్ విజయవాడ ప్రాజెక్ట్ పర్యవేక్షణలో పనులు చేపట్టారు.

ఈ ఏడాది వేసవిలో నిర్మాణం పూర్తి చేశారు.

నాణ్యత ఏది?



గోతులు ఏర్పడి బురదగా మారిందిలా..

ఎంతో కీలకమైన ఈ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపించినట్లు కళ్లకు కడుతోంది. ఇంకా ప్రారంభం కాని ఈ రహదారి పలుచోట్ల దారుణంగా దెబ్బతినిపోయింది. చాలా చోట్ల కుంగిపోయి, గోతులేర్పడ్డాయి. మరి కొన్నిచోట్ల బీటలు వారి భారీ పగుళ్లేర్పడ్డాయి. నిబంధనల ప్రకారం రహదారికి ఇరువైపులా అంచుల్లో రబ్బీసుతో బరం పోయాల్సి ఉండగా, మట్టితో సరి పెట్టేశారు. దీంతో వర్షాలు కురిసినపుడల్లా బురదమయంగా తయారవుతోంది.

అధికారులు నీరుగార్చారు

ఈ రహదారి అభివృద్ధి కోసం పలువురు ప్రజాప్రతినిధులు కృషి చేశారు. తొలుత 2013లో అప్పటి ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, అంపాపురానికి చెందిన రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు కృషితో నిధులు మంజూరయ్యాయి. సాంకేతిక కారణాలతో ఇవి వెనక్కుపోయాయి. 2014లో వల్లభనేని వంశీ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దీనిపై దృష్టి పెట్టారు. గతేడాది రూ.1.30 కోట్లు మంజూరయ్యాయి. రహదారి నిర్మాణం కోసం నాయకులు ఇంతలా శ్రమిస్తే, నాణ్యత విషయంలో రాజీ లేకుండా వ్యవహరించాల్సిన అధికారులు కళ్లు మూసుకోవడంతో కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైపోయింది.

డీఈ ఏమంటున్నారంటే

రహదారి వ్యవహారంపై పంచాయతీరాజ్ శాఖ డీఈ రాజారావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. రహదారి మూడుచోట్ల దెబ్బతిన్నట్లు తాము గుర్తించామన్నారు. కల్వర్టులు నిర్మించిన చోట బి.టి వేయకపోవడంతో కుంగిపోయిందన్నారు. గుత్తేదారుతో ఇప్పటికే మాట్లాడామని, సోమవారం నుంచే మరమ్మతులకు సంబంధించిన కార్యాచరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్



ప్లాట్‌ఫాంపై పెరిగిన గడ్డి, పొదలను తొలగిస్తున్న ఉద్యోగులు

అంపాపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం): స్థానిక తేలప్రోలు(అంపాపురం) రైల్వేస్టేషన్‌లో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. రైల్వేశాఖ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. స్టేషన్ ఆవరణ, ప్లాట్‌ఫాంలపై పెరిగిన గడ్డి, పొదల్ని తొలగించారు. చీపుర్లు చేతపట్టి శుభ్రం చేశారు. అంపాపురం సర్పంచి కాకాని సంజయ్, తెదేపా మండల ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు, గ్రామ తెదేపా అధ్యక్షుడు వేమూరి అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఉపకారవేతనం



విద్యార్థికి ఉపకారవేతనం అందిస్తున్న వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థికి చదువు కొనసాగించడం కోసం బాపులపాడు గ్రామ తెదేపా అధ్యక్షుడు కొల్లి వెంకట్రావు రూ.10వేలు ఉపకారవేతనం అందించారు. ఆదివారం గ్రామపార్టీ కార్యాలయంలో ఉపకారవేతనం సొమ్మును అందించారు. వరిగంజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు తక్షణం చెల్లింపులు జరపాలి

గన్నవరం (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణం చెల్లింపులు జరపాలని బాధితుల సంఘం గౌరవాధ్యక్షులు కొండా వీరాస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం గన్నవరంలో నిర్వహించిన అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మంది అగ్రిగోల్డ్ మోసం వల్ల బాధపడుతున్నారని చెప్పారు. బాధితులకు చెల్లింపులు జరిపేందుకు ప్రభుత్వం తక్షణం ఏర్పాట్లు చేయకపోతే.. ఉద్యమం చేపడతామన్నారు. ఈ నెల 26 నుంచి సెప్టెంబరు 17వరకూ రాష్ట్రవ్యాప్త యాత్ర చేపడతామన్నారు. సమావేశంలో పెద్దు వెంకటరత్నం, కఠారి శ్రీనివాసరావు పలువురు బాధితులు పాల్గొన్నారు.

దొంగలా మారిన తాపీ మేస్త్రీ / రూ.30వేల విలువచేసే బంగారం స్వాధీనం

గోపవరం(ముసునూరు), న్యూస్‌టుడే : ముసునూరులో పోలీసులు మరో చోరీ కేసును 12 గంటల్లో ఛేదించారు. నిందుతుడిని పట్టుకుని కటకటాల వెనక్కి పంపించారు. ఆయా వివరాలను ఆదివారం నూజివీడు సీఐ రామ్‌కుమార్ విలేకర్లకు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గోపవరం గ్రామంలో ఈనెల 19న చిలకంటి సుబ్బారావు శుభకార్యం నిమిత్తం బయటకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చేసరికి బీరువా తాళం ధ్వంసం చేసి ఉండటాన్ని గుర్తించారు. బంగారపు బ్రాస్‌లెట్, ఉంగరం, కొంత నగదు చోరీకి గురైంది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై కె.శివనారాయణ విచారణ చేపట్టారు. బాధితులు ఇటీవలే కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన తాపీ పనివారు పనులు చేస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రామ్‌కుమార్, ఎస్సై శివనారాయణ

కూలీలు రెండు రోజుల క్రితమే వారి స్వగ్రామానికి వెళ్లారు. మేస్త్రీ రావి సురేష్(23) మాత్రం ఆరోజు గ్రామంలోనే ఉన్నట్లు గుర్తించారు. విచారణలో కొన్ని అనుమానాలు రావడంతో పోలీసులు సురేష్‌ను విచారించడంతో... తానే ఈ దొంగతనానికి ఒడిగనట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన సుమారు రూ.30వేలు విలువ చేసే నగదును పోలీసులకు అప్పగించాడు. నూజివీడు సీఐ ఎమ్.రామ్‌కుమార్, ఎస్సై కె.శివనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం అతనిని అరెస్టు చేశారు. ఈ కేసును ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన కానిస్టేబుల్ విష్ణుని అభినందించి, ప్రోత్సాహక నగదు అందజేశారు. రూరల్ ఎస్సై బి. సతీష్ వారి వెంట ఉన్నారు.

ఈ ఏడాదిలో ముసునూరు ఎస్సై కె.శివనారాయణ ఇప్పటికి నాలుగు భారీ కేసులు ఛేదించడం ప్రశంసనీయం అని సీఐ పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో సిబ్బంది చురుగ్గా వ్యవహరించడం వల్లనే వెంటనే రికవరీలు చేయగలిగామన్నారు. రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆటోడ్రైవర్లు ప్రయాణికులను ఎక్కువగా ఎక్కించవద్దని సూచించారు.

విఘ్నేశ్వరుడిని ఆవిష్కరిద్దాం

ఈ నెల 25న వినాయక చవితి. ఈ పండుగకు పర్యావరణ హిత గణపతి విగ్రహాలను వినియోగిద్దాం. మట్టి, కూరగాయలు, వివిధ రకాల ఫలాలు, మిఠాయిలు తదితర తినుబండారాలతోపాటు మట్టిలో సులభంగా కలిసిపోయే గుణాలు గల పదార్థాలతో మట్టి ప్రతిమల్ని తయారు చేయొచ్చు. బొజ్జగణపయ్యతోపాటు తల్లిదండ్రులైన శివపార్వతులతో కలిసి ఉన్న ఆది దేవుని రూపాలను చిత్రలేఖనం ద్వారా ఆవిష్కరించొచ్చు. ఇలా విద్యార్థులు, పిల్లలు తయారు చేసిన గణపతి బొమ్మలు, గీసిన చిత్రాలను 'ఈనాడు'లో ప్రచురించదలిచాం. మీరు చేయాల్సిందల్లా మీరు సృజనాత్మకంగా తయారు చేసిన ప్రతిమ, గీసిన చిత్రాలను మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈ కింది పేర్కొన్న వాట్సప్ సంఖ్యకు పంపడమే. వాటిలో విభిన్నమైన వాటిని ఎంపిక చేసుకొని ప్రచురిస్తాం.

మా వాట్సప్ సంఖ్య 98486 27585

బిర్యానీ.. కహానీ

ఆదివారం... ఆరోజు కోసం వారమంతా ఎదురుచూస్తారు వసతిగృహాల విద్యార్థులు... ఎందుకంటే మెనూ ప్రకారం బిర్యానీ వండి వడ్డిస్తారని... వాస్తవంగా ఏమి జరుగుతుందో అని... 'న్యూస్‌టుడే' ఆదివారం రెండు జిల్లాల్లోని ఆరు కేంద్రాల్లో హాస్టళ్లను ప్రత్యక్షంగా పరిశీలించింది... వేమూరులో వంటే చేయలేదు... మైలవరం, సత్తెనపల్లి మండలం ఫణిదంలలో తెల్లన్నం పెట్టారు...పొన్నూరులో చివరన వారికి లేనే లేదు... మిగతా చోట్ల ఇదే పరిస్థితి... బలహీనవర్గాల పిల్లల చదువుకు ఆసరాగా ఏర్పాటు చేసిన వసతిగృహాల్లో సంక్షేమం ఎంత నేలబారుగా ఉందో ఈ పరిశీలనలో వెల్లడైంది. కేంద్రాల వారీగా పరిశీలన అంశాలు ఇవీ...

- గుడిమెట్లపై సాపాటు... పొలం పనుల్లో పాట్లు
- వసతిగృహాల్లో మెనూ తారుమారు... పట్టించుకొనే వారు కరవు



తెల్లన్నమే పలావు..!

కోడిని వేలాడదీసి, తెల్లన్నం తింటూ 'ఇవాళ మాది కోడి కూర..' అంటూ అహనా పెళ్లంట సినిమాలో కోట శ్రీనివాసరావు చెప్పిన సంభాషణలు తెగ హాస్యాన్ని పుట్టించి, కితకితలు పెట్టించాయి. ఇంచుమించు అదే తీరుగా తెల్లన్నంలో కొన్ని బంగాళాదుంప ముక్కలు వేసి 'ఇదే బిర్యానీ' అంటూ సరిపెట్టుకోమన్నారు. ఆ వైనం మైలవరం సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహంలోనిది.

మెనూ ప్రకారం బిర్యానీ వండాల్సి ఉంది. అయితే తెల్లన్నంలో కన్పించీ, కన్పించని విధంగా కొన్ని బంగాళాదుంపల ముక్కలు, వాసన కూడా రాని నాలుగైదు బిర్యానీ ఆకులతో ఉదయం 11 గంటలకే వంట ముగించారు. దానిలో కలుపుకోవటానికి ఉడికించిన కోడిగుడ్లు, బంగాళాదుంప కూర, రసంతో సరిపెట్టారు.

వసతిగృహంలో 70 మంది విద్యార్థులున్నట్లు చెబుతుండగా, భోజనం చేసింది మాత్రం 35 మందే. ఆ మేరకు మాత్రమే ఆహార పదార్థాలను తయారు చేశారు. మిగతా వారు ఇళ్లకు వెళ్లారని విద్యార్థులు చెబుతున్నారు.

వార్డెన్ ఉదయం వచ్చి వెళ్లారని విద్యార్థులు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, మైలవరం



తెల్ల అన్నాన్ని వడ్డిస్తున్న సహాయకురాలు



వంటగదికి తాళం వేసి ఉన్న దృశ్యం

వార్డెన్ లేరు... వంటచేయలేదు

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు బీసీ బాలికల వసతిగృహంలో 70 మంది విద్యార్థినులు ఉండాలి. ఉదయం 11 గంటలకు 20 మంది మాత్రమే ఉన్నారు. భోజనం విషయంపై వారిని ప్రశ్నించగా మధ్యాహ్నం 12.30 గంటలకు పెడతారని చెప్పారు. ఆ సమయానికి కనీసం వంటగది తాళాలు కూడా తియ్యలేదు. విద్యార్థులంతా ఒంటిగంట సమయంలో స్థానిక షిరిడీ సాయిబాబా గుడి వద్ద నిర్వహించిన అన్నసమారాధనకు వెళ్లి భోజనం చేశారు.

సంక్షేమాధికారిణి రాకపోవటంతో ఆమె గదికి తాళం వేసి ఉంది. కనీసం వంటవారు, కాపలాదారులు కూడా లేరు.



ఉదయం 11 గంటలకు వసతిగృహం వరండాలో కూర్చొని ఉన్న విద్యార్థినులు



60 మంది పిల్లల కోసం వండిన బిర్యానీ, బంగాళాదుంప కూర, పెరుగు చట్నీ, రసం

మొత్తం 75... హాజరు వేసింది... 60 వాస్తవంగా ఉన్నది.. 50

అవనిగడ్డ: అవనిగడ్డ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర ప్రత్యేక వసతిగృహంలో హాజరులో మతలబు బయటపడింది.

హాస్టల్‌లో వాస్తవంగా 75 విద్యార్థులు ఉండగా, హాజరు 60 చూపించారు. భోజనాలు చేసింది 50 మంది.

మెనూ అమలు చేస్తున్నా పరిమాణం తక్కువగా ఉండటం, వంట మనిషి పోస్టు ఖాళీగా ఉండటంతో కామాటి (సర్వెంట్) వంటలు చేస్తున్నారు.

బిర్యానీలో పెరుగు చట్నీ బదులు మజ్జిగ చట్నీ వడ్డించారు.



భోజనం చేస్తున్న విద్యార్థులు

పర్యవేక్షణ కరవు

నందిగామ బీసీ బాలుర కళాశాల వసతిగృహంలో 59 మంది, పాఠశాల వసతిగృహంలో 51 మంది విద్యార్థులు వసతిపొందుతున్నారు. గుడ్డు బిర్యానీ వండారు. మొత్తం 110 మంది విద్యార్థులకు కేవలం 50మంది విద్యార్థులే భోజనం చేశారు.

వసతి గృహ సంక్షేమాధికారిణి ఆగస్టు 15న వచ్చారని, ఇప్పటివరకు రాలేదని విద్యార్థులు తెలిపారు.

- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

చాలీ చాలక.. కడుపు నిండక..

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు బీసీ బాలుర వసతిగృహంలో కోడిగుడ్డుతో బిర్యానీ చేయకుండా, బిర్యానీ అన్నంతోపాటు కోడిగుడ్డు పెట్టారు. చివరకు వచ్చిన విద్యార్థులకు సరిపడ ఆహారం అందకపోగా వారికి కోడిగుడ్లు కూడా పెట్టలేదు. వసతిగృహంలో 97 మంది విద్యార్థులు ఉన్నారని అధికారులు చెబుతుండగా, 65 మంది మాత్రమే భోజనం చేశారు.

అన్నం ఉండలు ఉండలుగా ఉండడంతో విద్యార్థులు తినలేకపోతున్నారు. నీళ్ల కుర్మాతోనే సరిపెట్టారు.

వసతిగృహ అధికారి మరో ప్రాంతం నుంచి రాకపోకలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల పర్యవేక్షణ అంతా దిగువశ్రేణి సిబ్బందే పర్యవేక్షిస్తున్నారు.



65 మందికి వండిన బిర్యానీ ఇదే...



సమీప పొలంలో పనిచేస్తున్న హాస్టల్ బాలురు

పొలం పనుల్లో విద్యార్థులు

గ్రామీణ సత్తెనపల్లి, న్యూస్‌టుడే : సత్తెనపల్లి మండలం పణిదంలోని బీసీ బాలుర వసతిగృహం విద్యార్థులు ఆదివారం వ్యవసాయ కూలీలుగా మారారు. పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్‌కు కిలోమీటరు దూరంలోని మైనేని సురేష్ అనే రైతు పొలంలో గడ్డి ఏరివేసి కుప్పలుగా వేస్తూ 'న్యూస్‌టుడే' కంటపడ్డారు.

వసతిగృహంలో 72 మంది బాలురకు 24 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన విద్యార్థులు ఇళ్లకు వెళ్లారని పిల్లలే నమ్మబలుకుతున్నారు.

బిర్యాని, గుడ్డు, మజ్జిగ వడ్డించాచాల్సి ఉండగా నూనె వాసన, రుచి మచ్చుకైనాలేని, ఉడికీ ఉడకని దొండకాయల్ని కారంలో కలిపినట్లుగా ఉన్న కూర, లావుపాటి మెతుకుల అన్నం 24 మందికి వడ్డించారు.

నీళ్లే నయమన్న చందంగా ఉన్న మజ్జిగతో సరిపుచ్చారు.

ఉదయం నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వసతి గృహ సంక్షేమ అధికారి హాస్టల్ వైపు రాలేదు.

గాండ్ల తెలుకుల సమస్యలను తీర్చండి

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గాండ్ల తెలుకులను బీసీ-బి నుంచి బీసీ-ఎ లోకి మార్చాలని ఆంధ్రప్రదేశ్ అఖిల గాండ్ల తెలుకుల రాష్ట్ర సమావేశం తీర్మానం చేసింది. గాండ్ల తెలుకుల సమస్యలను పరిష్కరించేందుకు వారి కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం గవర్నర్‌పేటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్రప్రదేశ్ అఖిల గాండ్ల తెలుకుల యువజన సంఘం ఆవిర్భావ సమావేశం సమావేశం జరిగింది. గాండ్ల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమస్యలను చర్చించేందుకు, భవిష్యత్ కార్యాచరణ నిమిత్తం తెలుకుల పెద్దలు, యువజనులు పాల్గొన్నారు. ముందుగా వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు గడిచినా గాండ్ల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితుల్లో మార్పు రాలేదన్నారు. 13 జిల్లాల్లో 7 లక్షల మంది జనాభా ఉన్న తెలుకులను చిన్న చూపు చూడడం తగదన్నారు. సమస్యలను పరిష్కరించుకునేందుకు ముఖ్యమంత్రి వద్దకు వెళితే కనీసం చూసేందుకు కూడా అనుమతించలేదన్నారు. మా హామీలను నెరవేర్చకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమావేశం కొన్ని తీర్మానాలను ఆమోదించింది.

బీసీ-బీ నుంచి బీసీ-ఎ లోకి మార్చాలి.

తెలుకుల విద్యార్థులకు ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక వసతి, ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయాలి.

రాష్ట్రంలో ఉన్న దేవాలయాలకు నూనె సరఫరా చేసే అవకాశం తెలుకుల కులస్థులకే అందించాలి.

గాండ్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

ఈ సమావేశంలో రుద్రగోపి, ఓరుగొండ సురేష్, ముత్యాలపాటి రాంబాబు, చంద్రశేఖర్, వంశీకృష్ణ, పారేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న అఖిల గాండ్ల తెలుకుల యువజన నాయకులు


మలిసంధ్యలో మహత్తర సేవలు



ఏడు పదుల వయసులోనూ అలుపెరగని ప్రస్థానం

నేడు సీనియర్ సిటిజన్స్ దినోత్సవం

తెనాలి(మారీస్‌పేట), న్యూస్‌టుడే



మలి వయసులో సాధారణంగా మనుమలు, మనుమరాళ్లతో కాలక్షేపం చేస్తూ, కాశీ, రామేశ్వరం యాత్రలకు వెళ్లే కార్యాచరణలోనే అత్యధికులు గడిపేస్తుంటారు. ఉద్యోగ విరమణ తరువాత రామాయణ, భగవద్గీత వంటి ఆధ్యాత్మిక గ్రంథ పఠనంతో ప్రశాంతంగా జీవించాలని చూస్తుంటారు మరికొందరు. సాధారణ శైలికి భిన్నంగా పనిలోనే విశ్రాంతిని వెతుక్కుంటూ... మలి వయసులోనూ మనసున్న సైనికుల్లా సేవల్లో సంతృప్తిని పొందుతూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు తెనాలికి చెందిన సీనియర్ సిటిజన్స్. ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి, వృద్ధుల కోసం ఆసరాగా నిలబడుతున్నారు. సోమవారం జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం సందర్భంగా ఆ నలుగురు ... సైనికుల గురించి తెలుసుకుందాం.

మహా ప్రస్థానాల బాగు కోసం..

మహాప్రస్థానంలో మొక్కల సంరక్షణలో వెంకటేశ్వరరావు

తెనాలిలోని హిందూ 'మహా ప్రస్థానం' అభివృద్ధి కమిటీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్న **బొమ్మదేవర వెంకటేశ్వరరావు** వాటి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. బుర్రిపాలెం రోడ్డులోని మహాప్రస్థానంలో సొంత నిధులతో పార్కింగ్ టైల్స్ వేశారు. పరిపాలనా భవన నిర్మాణం సగంలో ఆగిపోగా మున్సిపాలిటీ నిధులు తెప్పించి పూర్తి చేశారు. గత ఏడాది మూడు వాటికల్లో కంపలను తొలగించి, రోడ్లు నిర్మించి, మొక్కలు నాటి, ఐమాక్స్ లైట్లతో ఆధునికీకరించారు. మహిళలకు దాతల సహకారంతో ప్రత్యేక వసతి గదులు నిర్మించారు. పట్టణంలో తన సొంత సొమ్ముతో 30 బల్లలు వేశారు. రైల్వే ప్రయాణికుల సంఘానికి అధ్యక్షునిగా ఉన్న ఆయన స్టేషన్‌లో ఎస్కలేటర్, లిఫ్టల కోసం దీర్ఘకాలిక పోరాటం చేసి విజయం సాధించారు. అధిక రేట్లతో ఉన్న పార్కింగ్‌ను రద్దు చేయించి తక్కువ ధరలకు ఏర్పాటు చేయించారు. ఎల్‌ఈడీ తెరల కోసం తీవ్ర కృషి చేశారు. మహిళలకు, సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేయించారు.

విశ్రాంత ఉద్యోగులకు తోడునీడగా...

గత 15 ఏళ్లుగా ఉదయం 9 గంటల నుంచి 12.30 గంటల వరకు ఆయన అక్కడే ఉంటారు. అక్కడకు వచ్చిన వారి సమస్యలను సావధానంగా వింటారు. అవసరాన్ని బట్టి అర్జీలు రాస్తారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతారు. ఉపాధ్యాయుడిగా పనిచేసి, వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించిన **మాచిరాజు రామకృష్ణమూర్తి** ఉద్యోగ విరమణ తరువాత పింఛన్‌దారుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా సంఘ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ సమస్యలపై వెంటనే స్పందిస్తారు. తల్లిదండ్రుల తరువాత వితంతు, అవివాహిత, విడాకులు తీసుకున్న కుమార్తెలకు పింఛన్లు తెచ్చేందుకు నిర్విరామంగా కృషి చేస్తారు. కుటుంబ పింఛన్లను తెప్పించి ఇస్తారు. జిల్లా ఖజానా, ఉప ఖజానా, బ్యాంకుల్లో ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే అక్కడ వాలిపోతారు. అధికారులతో మాట్లాడి ఏ పింఛన్‌దారుడు ఇబ్బంది పడకుండా చూస్తారు.



పింఛన్‌దారుల సమస్యల పరిష్కారం కోసం అర్జీ రాస్తున్న రామకృష్ణమూర్తి

ప్రజా సమస్యలపై నిత్యం యుద్ధమే

ఏడు పదుల వయసులో నిత్యం సైకిల్‌పై సవారీ చేస్తూ శ్రీమంతుడిలా కనిపిస్తారు **పాఠంశెట్టి కృష్ణారావు.** పంచాయతీరాజ్ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుత వయసు 76 ఏళ్లపైనే. పట్టణాభివృద్ధి సంఘానికి కార్యదర్శిగా, పింఛన్‌దారుల సంఘానికి కోశాధికారిగా పనిచేస్తున్న ఆయన సామాజిక సమస్యలపై వెంటనే స్పందిస్తారు. కాలువలు కలుషితమవుతున్నాయని మున్సిపల్ మార్కెట్‌లో ఉన్న చేపల దుకాణాలను అక్కడ నుంచి తరలించేలా లోకాయుక్తలో కేసు వేసి పోరాడారు. మున్సిపల్ స్థలాల ఆక్రమణలు, ఖాళీస్థలాలు ఇతర సమస్యలపై లోక్ అదాలత్‌లోనూ 20 వరకు కేసులు వేసి ఆస్తులను కాపాడారు. వైకుంఠపురం సమీపంలో రాకపోకలకు పెద్ద సమస్యగా మారిన కొల్లూరు రోడ్డులో రైల్వే వంతెన కింద రెండో రోడ్డును వేయించారు. పురపాలక సంఘంలో నిధుల దుర్వినియోగంపై సమాచార హక్కు చట్టం ద్వారా పోరాటం చేసి విజయం సాధించారు. స్వచ్ఛ తెనాలి కార్యక్రమంలో భాగస్వామిగా ఉన్న ఆయన ఎక్కడ చెత్త కనపడినా వెంటనే స్పందిస్తారు.



స్వచ్ఛ తెనాలిపై అవగాహన కల్పిస్తున్న పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి కృష్ణారావు

దాతృత్వంతో సంతృప్తి..

తనకున్న దానిలో కొంత భాగాన్ని వితరణ చేస్తూ సంతృప్తిని పొందుతున్నారు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు **మొవ్వా సత్యనారాయణ.** 2008లో ఉద్యోగ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలో రోటరీక్లబ్ ఆఫ్ వైకుంఠపురంకు అధ్యక్షులుగా పనిచేసిన సమయంలో జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలలకు 120 బల్లలను అందజేశారు. మున్సిపల్ మార్కెట్ వంతెనపై తన సొంత నిధులు రూ.లక్ష వెచ్చించి ప్రయాణికుల విశ్రాంతి ప్రాంగణాన్ని నిర్మించారు. పురపాలక సంఘం నిర్వహిస్తున్న అనాథల నైట్ షెల్టర్‌లో చీరలు పంపిణీ, అన్నదానాలు చేస్తుంటారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సంఘం కార్యదర్శిగా రెండేళ్లుగా వేసవి చలివేంద్రాల నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. విద్యార్థులు, క్రీడాకారులకు ఆర్థిక సాయం చేస్తున్నారు.



మహిళలకు మున్సిపల్ కమిషనర్ ద్వారా చీరలు పంపిణీ చేయిస్తున్న సత్యనారాయణ



నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన త్రిమూర్తిరావుతో సదస్సు నిర్వాహక కమిటీ సభ్యులు

ముగిసిన వైద్య విద్య కార్యక్రమం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: రాష్ట్ర సర్జన్ల సంఘం, కాటూరి, ఎన్నారై, గుంటూరు వైద్య కళాశాలలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర వైద్య విద్య కార్యక్రమం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. రాష్ట్ర సర్జన్ల సంఘం నూతన అధ్యక్షుడిగా త్రిమూర్తిరావు(విజయవాడ) బాధ్యతలు స్వీకరించారు. గత మూడు రోజుల నుంచి ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు సర్వజనాసుపత్రిలోని మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లలో నిపుణులైన వైద్యులు నిర్వహించిన శస్త్రచికిత్సలను జింకాన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పెద్ద తెరలపై ప్రత్యక్షంగా తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. సర్జరీ జరుగుతుండగానే వైద్యులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద ఉన్న పరికరాలను కొనుగోలు చేయడానికి వైద్యులు రావడంతో సందడిగా కనిపించింది. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ ఛైర్మన్, జీఎంసీ ప్రధాన ఆచార్యులు సుబ్బారావు, కార్యదర్శి నూతలపాటి శ్రీనివాసరావు, సంయుక్త ఛైర్మన్ ధూళిపాళ్ల మురళి, సైంటిఫిక్ కమిటీ ఛైర్మన్ ఎస్.ఉమాశంకర్, జనరల్ సర్జన్లు కాంప్రసాద్, ఫయాజ్ అహ్మద్, జీవీ కృష్ణారావు, వెనిగళ్ల బాలభాస్కరరావు, నిమ్మల శేషయ్య, కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహీధర్

వైద్యునికి బేరియాట్రిక్ సర్జరీ.. బేరియాట్రిక్ సర్జన్ వలేటి మహీధర్ నిర్వహించిన సర్జరీని వైద్యులంతా ఆసక్తిగా తిలకించారు. గుంటూరు జిల్లాకే చెందిన ఓ యువ వైద్యుడు 133 కేజీలు బరువు ఉండడంతో పాటు బీఎంఐ 32.5 దాటడంతో బేరియాట్రిక్ సర్జరీ సిఫార్సు చేశారు. దీంతో మహీధర్ అతనికి సర్వజనాసుపత్రిలో బేరియాట్రిక్ సర్జరీ నిర్వహించారు. వైద్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ సర్జరీ అనంతరం మూడు నుంచి నాలుగు నెలల్లోనే స్థూలకాయం తగ్గటమే కాదు.. దీని మూలంగా వచ్చే ఇతరత్రా సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయన్నారు. ఆహార నియంత్రణ, వ్యాయామాలతో బరువు తగ్గనపుడు ఈ సర్జరీ చేయించుకోవటం మంచిదని సూచించారు. అదేవిధంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిపుణులైన వైద్యులు సుబ్రహ్మణ్యం, ఫర్వీజ్, సుబ్రహ్మణేశ్వరరావు, సెంథిల్‌నాథన్, సాహూ తదితరులు సుమారు 15 మందికి వివిధ రకాల సర్జరీలు నిర్వహించారు. ఇందుకు జీజీహెచ్ మత్తు వైద్యులు పూర్తి సహకారం అందించారు. ఒకే రోజు ఇన్ని సర్జరీలు జరగడం కూడా జీజీహెచ్ చరిత్రంలో ఇదే తొలిసారి అని వైద్యులు తెలుపుతున్నారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.



వైద్య విద్య కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద వైద్యుల సందడి

జానపదంతోనే సినిమా పాటలొచ్చాయ్..!

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే : సినిమా పాటకు పుట్టుక జానపదం అని, అటు వంటి కళ బతకాలంటే కళాకారులకు ప్రోత్సాహం అవసరమని జానపద గేయరత్న దామోదర గణపతిరావు అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత సాంస్కృతిక సమితి సౌజన్యంతో జయహో.. జానపదం, ఆడదాం.. పాడదాం.. అనే కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిరావు మాట్లాడుతూ తాను ఘంటశాల సంగీత కళాశాల, ఎం.బి.విజ్ఞాన కేంద్రంలలో మాత్రమే ఇప్పటి వరకు కార్యక్రమాలు నిర్వహించానని, అయితే తుమ్మలపల్లి కళాక్షేత్రం కళాకారులకు దూరంగా ఉంటుందన్నారు. మేయర్, ఉపమేయర్, శాసనసభ్యులు స్పందించి కళాకారులకు తుమ్మలపల్లి కళాక్షేత్రం అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.



ఆకట్టుకున్న జానపద గేయాలు, కళాకారుల నృత్యాలు

అనంతరం 8 మంది కళాకారులైన గద్దర్, సుద్దాల అశోక్‌తేజ, గోరేటి వెంకన్న, రామకృష్ణప్రసాద్, సతీష్, మోహిత్‌రామ్, పద్మశ్రీలచే జానపద గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులను రంజింపజేశారు. కొన్నిపాటలు వీక్షకుల కాళ్లను సైతం కదిలించాయి. జానపద పురస్కార గ్రహీతలు ఆర్.పిచ్చయ్య, శరత్, కృపానందం, కోనాల వంశీకృష్ణారెడ్డి, కొండా వేణుగోపాలరెడ్డి చేతుల మీదుగా కళాకారులను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాకారులు ప్రజలను చైతన్య పరిచేందుకు పుట్టాయన్నారు. జానపద గేయాల ద్వారా కృషి చేస్తున్న వారందరినీ అభినందించారు. సాంఘిక దురాచారాలు అంటరానితనం రూపుమాపేందుకు జానపద కళాకారుల నిర్వహించే అవగాహన ద్వారానే ప్రజలలో ఉత్తేజం కల్గిందన్నారు. ఈ కార్యక్రమంలో తటవర్తి సూర్యనారాయణ, మరుపిళ్ల హనుమంతరావు, పోతిన వెంకట మహేష్, మాసాబత్తుల శ్రీనివాస్, వడ్డే శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



విజయవాడకు చెందిన నాగేశ్వరరావు వ్యాపారి. ఆయనకు భార్య, ఇంజినీరింగ్, ఫార్మసీ చదివే పిల్లలు ఉన్నారు. వారింట్లో నలుగురికి కలిపి 18 ఫోన్లు ఉన్నాయి. వాటిలో వాడేది ఐదారే. కొత్త మోడల్‌వస్తే కొనేయడం.. పాతవి పక్కన పడేయంతో లెక్కకు మిక్కిలిగా అవి పేరుకుపోయాయి.

గుంటూరుకు చెందిన ఫణిచక్రవర్తి ప్రభుత్వ ఉద్యోగి. ఆయన ఇంట్లోనూ ఐదుగురు సభ్యులున్నారు. ఒక్కొక్కరికి నాలుగేసి చొప్పున 20 ఫోన్లు ఇంట్లో ఉన్నాయి. అదేంటి ఐదు ఫోన్లు ఉంటే చాలనుకుంటున్నారా..? పనిచేసే ఫోన్లు ఐదే. కానీ మరమ్మతులకు గురైపడేసిన ఫోన్లు 15 వరకు ఉన్నాయి. కొత్త మోడల్ ఫోన్ మార్కెట్‌లోకి వస్తే ఈ ఇంట్లోని ఎవరో ఒకరు కొనుగోలు చేస్తారు. పాతవి మూలనపడుతుంటే.. కొత్తవి వారిని పలకరిస్తూనే ఉన్నాయి.

కొని పడేస్తున్నారు...

- ఇళ్లల్లో ఇబ్బడిముబ్బడిగా సెల్‌ఫోన్లు
- పేరుకుపోతున్న పాత ఫోన్లు
- ఈ-వ్యర్థాల లెక్క తేల్చేందుకు పీసీబీ ఇంటింటా సర్వే

అమరావతి ఫీచర్స్, న్యూస్‌టుడే

ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ప్రతి ఇంట్లోనూ అవసరమైన వాటికంటే అధికంగా సెల్‌ఫోన్లు ఉంటున్నాయి. కొత్తదాని అవసరం లేకపోయినా కొనేస్తూ పాతవి మూలనపడేస్తున్నారని దీని వల్ల చేతిచమురు వదలడంతోపాటు ఈ-వ్యర్థాలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. గుంటూరు, విజయవాడ నగరాలతో పాటు నవ్యనగరి అంతటా ఈ నయా పోకడ కనిపిస్తుంది. స్మార్ట్‌ఫోన్ లేనిదే పొద్దు గడవని పరిస్థితి ఎక్కువమందిలో ఉంటుంది. మూడేళ్ల చిన్నారి నుంచి పండు ముదుసలి వరకు ఎవరి చేతిలో చూసినా ఫోన్లే దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ఇంట్లో మనుషులకంటే సెల్‌ఫోన్లు పెరిగిపోతున్నాయి. సమాచారం, విజ్ఞానం, రోజువారీ అవసరాలతోపాటు కాలక్షేపానికి సెల్‌ఫోన్ ప్రధాన సాధనంగా ప్రస్తుతం మారింది. అయితే మొబైల్‌పై వ్యామోహం పెరిగి ఇష్టారాజ్యంగా వాటిని వాడితే మానసికంగా ఇబ్బందులు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు వెబ్‌సైట్లు, స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి సంస్థల వ్యూహంలో చిక్కుకుని యువత డబ్బు, సమయాన్ని వృథా చేస్తున్నారని వివిధ సర్వేలు, పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఫోన్ల నుంచి వెలుబడే వ్యర్థాల నిర్వహణ పద్ధతులు నగరాల్లోనే సరిగ్గా లేవు. ఈ పరిస్థితుల్లో సాధారణ పట్టణాలు, పల్లెల్లో కొండలా పేరుకుపోతున్న సెల్‌ఫోన్లతో వెలుబడే వ్యర్థాలతో మానవ మనుగడకు ముప్పు వాటిల్లే పరిస్థితులు దాపురిస్తున్నాయి.

కొత్త మోడళ్ల ప్రవాహం..

ప్రముఖ ఫోన్ల ఉత్పత్తి సంస్థలు ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి కొత్త మోడల్ ఫోన్లను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయి. వాటి సామర్థ్యం.. ఫీచర్ల సంగతి ఎలా ఉన్నా గత ఫోన్లకు భిన్నంగా ఉంటాయని ప్రకటనలు గుప్పిస్తున్నాయి. దీంతో సాంకేతికతపై మోజు పెంచుకున్న యువత చేతిలో ఉన్న ఫోను పాతదిగా కనిపిస్తుంది. క్రెడిట్ కార్డులు, వాయిదా పద్ధతులు ఉండనే ఉండడంతో చాలామంది కొత్త మోడల్‌వస్తే కొనుగోలు చేసేందుకు ఇష్టత చూపిస్తున్నారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో ఈ తరహా కొనుగోళ్లు ఎక్కువగా ఉంటున్నాయి.

అమ్మే ఆలోచన రాదు.. వాడరు..

చాలామంది తమ ఇళ్లలో ఫీచర్(కీప్యాడ్) ఫోన్ల నుంచి స్మార్ట్‌ఫోన్ల వరకు కుప్పలుకుప్పలుగా పడేస్తున్నారు. అమ్ముదామంటే అంతగా కొనేవాళ్లు ఎవ్వరూ ఉండరు. ఎవరైనా ముందుకొచ్చినా.. బాగా పనిచేసే ఫోన్‌కు సగం ధర రావట్లేదనేది చాలా మంది అభిప్రాయం. అతి తక్కువమంది మాత్రమే కొన్ని వెబ్‌సైట్ల ద్వారా పాత ఫోన్లను విక్రయించి చేతులు దులుపుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. ఒకసారి కొనుగోలు చేసిన ఫోన్‌ను వీలైనంత ఎక్కువకాలం సద్వినియోగం చేసుకోవాలని అనవసరంగా ఫోన్ల కొనవద్దని వారు సూచిస్తున్నారు. రెండోరకం ఫోన్ల మార్కెట్ నవ్యనగరిలో విస్తృతంగా ఉన్నా ఒకసారి ఫోన్ కొనుగోలుచేసి కొద్ది రోజులు వాడిన తర్వాత అది మరమ్మతులకు వచ్చి మూలనపడేసే వారే కొనుగోలుదారుల్లో ఎక్కువమంది ఉంటున్నారు.



విక్రయ కేంద్రాలు.. మెకానిక్‌ల వద్ద కుప్పలు

నగరాల నుంచి సాధారణ పల్లెల వరకు ప్రస్తుతం సెల్‌ఫోన్ విక్రయ మార్కెటింగ్ తారాస్థాయిలో ఉంది. ఎక్కువమందికి సెల్‌ఫోన్ విక్రయాలు ఉపాధి కల్పిస్తున్నాయి. విజయవాడ, గుంటూరు నగరాల్లో వేల సంఖ్యలో ఫోన్లు విక్రయించే.. మరమ్మతులుచేసే కేంద్రాలుండగా పట్టణాలు, పల్లెల్లోనూ అవి వందల్లో ఉన్నాయి. అక్కడ వాడకుండా పడేసిన ఫోన్లు కుప్పలుతెప్పలుగా దర్శనమిస్తున్నాయి. గుంటూరులో ఒక పేరున్న మెకానిక్ వద్ద పాతఫోన్లు.. వాడకానికి పనికిరాని ఫోన్లు సుమారు వెయ్యి వరకు ఉన్నాయి. ఇక ప్రముఖ కంపెనీలకు చెందిన మరమ్మతు కేంద్రాల్లో అయితే ఇవి వేలల్లో ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్‌కు చిన్నపాటి మరమ్మతువస్తే దాన్ని చేయించుకుని వాడడం కంటే కొత్తది కొనుగోలు చేయడానికే యువత మొగ్గు చూపిస్తున్నది. దీంతో పాత వాటికి బదులు కొత్త మోడల్ ఫోన్లు ఇబ్బడిముబ్బడిగా ప్రజల చెంతకు చేరుతున్నాయి.

నవ్యనగరి ప్రాంత పరిధిలోని గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 30 లక్షల కుటుంబాలు.. సుమారు కోటిమంది జనాభా ఉంటే వాడకంలో ఉన్నవి.. పాతవి.. మూలనపడేసిన ఫోన్లు కలిపి సుమారు కోటిన్నర వరకు ఉంటాయని ప్రాథమిక అంచనా. ప్రజా సాధికార సర్వేలో ప్రతి కుటుంబానికి రెండు నుంచి మూడు ఫోన్లు ఉన్నట్లు వెల్లడైంది. ఇక సర్వేలోకి రాని ఫోన్లు లక్షల్లో ఉన్నాయి.

పీసీబీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే


ఫోన్లు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతే వాటితో వెలువడే వ్యర్థాలు పర్యావరణానికి.. మానవాళికి ముప్పు కలిగిస్తున్నాయి. ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాల్లో(ఈ-చెత్త) గతంలో సెల్‌ఫోన్ ఉండేది కాదు. ఇప్పుడది మొదటి స్థానానికి చేరింది. ఏటా విజయవాడ, గుంటూరు నగరాల నుంచే సుమారు 10 లక్షల టన్నుల ఈ-చెత్త వెలుబడుతుంది. భూమి లోపల ఈ-వ్యర్థాలుంటే ఆ ప్రాంతమంతా విషపూరితంగా మారుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ల ద్వారా వెలువడే ఈ-చెత్తతో ముప్పు రాబోతుందనే హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) తాజాగా రంగంలోకి దిగింది. ఈ-వ్యర్థాల లెక్కను పక్కాగా తెలుసుకునేందుకు రెండు దశల్లో సర్వే చేయబోతుంది. మొదటి దశలో నివాసగృహాల్లో ఫోన్లు ఎన్ని ఉన్నాయి.. వాటిలో వాడకుండా ఉన్నవి ఎన్ని.. మిగిలిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఎన్ని ఉన్నాయనేది తేల్చనున్నారు. రెండోదశలో పరిశ్రమల్లో వ్యర్థాలను గుర్తించనున్నారు. ఇంటింటా సర్వేతో ఫోన్ల రూపంలో ఉన్న ఈ-చెత్తతోపాటు పాతవి వదిలి ప్రజలు కొత్తబాట ఎందుకు పట్టారు..జరగబోయే నష్టాలపై ఒక అవగాహన రాబోతుంది.

కార్తీక్... కిర్రాక్

- గుంటూరు యువకుడు.. స్టాన్‌ఫోర్డు వర్సిటీ అధ్యాపకుడు
- కార్తీక్ అసమాన ప్రతిభకు యూఎస్ ప్రభుత్వం గుర్తింపు

ఆ విశ్వవిద్యాలయంలో సీటు రావటాన్ని చాలా అరుదైన విషయంగా చెప్పుకుంటాం. అలాంటిది ఏకంగా పాఠ్యాంశాలు బోధించే సువర్ణావకాశం రావటాన్ని ఇంకెంత ఘనంగా చెప్పుకోవాలి. అలాంటి అరుదైన అవకాశం మన గుంటూరుకు చెందిన యువకుడికి రావటం దేశానికి గర్వకారణం. ప్రపంచంలోనే వైద్య విద్యకు ఎంతో ప్రఖ్యాతగాంచిన స్టాన్‌ఫోర్డు విశ్వవిద్యాలయం(స్టాన్‌ఫోర్డు మెడిసిన్)లో సహాయ ఆచార్యుడిగా పనిచేసే అదృష్టం గుంటూరు వైద్య కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి డాక్టర్ మిక్కినేని కార్తీక్‌కు దక్కింది.

- ఈనాడు, గుంటూరు



గుంటూరు వైద్య కళాశాలలో 2004-10 మధ్య యూజీ పూర్తి చేసిన ఆ యువకుడు పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు చేయటానికి 2012లో అమెరికా వెళ్లారు. 2012 నుంచి 2016 దాకా న్యూయార్క్‌లోని ఫిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో 'వాస్క్యూలర్ సర్జరీ' ఎండీ విద్యను పూర్తి చేశారు. వైద్య విద్యలో ఎంతో అసమాన ప్రతిభ కనబరిచిన ఈ యువకుడికి 14 బంగారు పతకాలు వచ్చాయి. మరో 11 ప్రచురణలు అంతర్జాతీయ జర్నళ్లల్లో ప్రచురితమయ్యాయి. వాసిక్యూలర్ డిపార్టుమెంట్‌లో మొత్తం 11 సీట్లు ఉంటే అమెరికాయేతర వ్యక్తిగా ఇతనికి మాత్రమే సీటు రాగా మిగిలిన పది మంది అమెరికా దేశానికి చెందినవారే.

కార్తీక్ ప్రతిభను గుర్తించి 'వాస్క్యూలర్ సర్జరీ' సహాయ ఆచార్యుడిగా నియమిస్తూ స్టాన్‌ఫోర్డు యూనివర్సిటీ అతనికి శుక్రవారం అధికారిక లేఖను పంపింది. అమెరికాలో ఎలాంటి వీసా లేకుండానే ఉండేందుకు వీలు కల్పిస్తూ అమెరికా ప్రభుత్వం అతనికి మరో సువర్ణావకాశం కల్పించటం ఇక్కడ గమనార్హం. ప్రపంచంలో నోబెల్ బహుమతి గ్రహీతలు, అత్యంత అరుదైన వ్యక్తులకు(ఎక్స్‌టార్డినరీ వ్యక్తులు) మాత్రమే అమెరికా ప్రభుత్వం జారీ చేసే 'ఓ-వన్ఏ' వీసాను స్టాన్‌ఫోర్డు వర్సిటీ సిఫార్సు మేరకు ఇతనికి జారీ చేయటం విశేషం. ఇప్పటి దాకా స్టాన్‌ఫోర్డు వర్సిటీలో ఈ తరహా వీసాతో భారత సంతతికి చెందిన ఏ ఒక్కరూ పనిచేయలేదని కార్తీక్ 'ఈనాడు'కు వెల్లడించారు. అమెరికాలోనే ఉండి అతను బోధన చేయటం వల్ల వర్సిటీకి, దేశానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని గుర్తించటం వల్లే అతనికి అమెరికా ప్రభుత్వం ఓ-వన్ఏ వీసాను జారీ చేసినట్లు తెలుస్తోంది.



కార్తీక్ గెలుచుకున్న పతకాలు, బహుమతులు

రెండు సార్లు ముఖాముఖి..

ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో అతన్ని రెండుసార్లు ఇంటర్వ్యూ చేశారు. ఇలా మౌఖిక పరీక్షలు నిర్వహించి వారు సంతృప్తి చెందాకే తన నియామకం వైపు మొగ్గుచూపారని కార్తీక్ వివరించారు. ఒకవైపు ఎండీ విద్యాభ్యాసం చేస్తూనే మరో వైపు చదువులో భాగంగానే పరిశోధనల వైపు దృష్టిసారించారు. హార్వర్డ్ వర్సిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అతని ప్రతిభను గుర్తించి రెండు రీసెర్చ్ ప్రాజెక్టులు మంజూరు చేశాయి. తప్పనిసరిగా ఆ పరిశోధనల ద్వారా వాస్క్యూలర్ సర్జరీలో విప్లవనాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడతానని కార్తీక్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. వైద్యంలో ఎంతో ముందుండే అమెరికా వంటి దేశాల్లో గుండె, కిడ్నీ, మోకీలు శస్త్రచికిత్సల ద్వారా శరీరంలో ఎక్కడికక్కడ వాపులు వచ్చి మరణాలు సంభవిస్తున్నాయని, అంత పెద్ద సర్జరీలను సాధ్యమైనంత వరకు చిన్న రంధ్రాల ద్వారా చేసేలా తన పరిశోధనలు దోహదం చేస్తాయని కార్తీక్ వివరించారు. అమెరికా మొత్తం మీద 3200 మంది మాత్రమే వాస్క్యూలర్ సర్జన్లు ఉండగా భారత లాంటి అతిపెద్ద దేశాల్లో వీరి సంఖ్య వేళ్లపైనే లెక్కపెట్టవచ్చని చెప్పారు. దేశంలో ఈ వైద్యుల కొరత బాగా ఉంది. మరోవైపు వాస్క్యూలర్ వైద్యసేవలు అందుకునే బాధితులు నానాటికీ పెరుగుతున్నారు. వీరి సమస్యకు పరిష్కారం చూపాలంటే వాస్క్యూలర్ సర్జన్ల వైద్యంలో ఎంతో అనుభవం గడించిన స్టాన్‌ఫోర్డు వర్సిటీ సీనియర్ ఆచార్యులతో కలిసి పనిచేయటం వల్ల కొంత పరిణతి వస్తుందన్నారు. అక్టోబరు 1న చేరాలని లేఖ పంపారని బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడేళ్ల పాటు తప్పనిసరిగా పనిచేసేలా ఎంఓయూపై సంతకం చేసినట్లు వివరించారు. వార్షికంగా అన్ని రాయితీలతో కలిపి రూ.3.25 లక్షల డాలర్లు ఇచ్చేలా ఒప్పందం కుదిరిందని తెలిపారు. మూడేళ్ల అనంతరం ఏపీ రాజదానికి వచ్చి ఇక్కడే వైద్యవిద్య సంస్థను నెలకొల్పి వైద్య రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తానని కార్తీక్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

విజయవాడలో వినియోగించే గణపతి ప్రతిమలన్నింటినీ కాలుష్య రహితంగా మార్చాలనే లక్ష్యంతో పర్యావరణ పరిరక్షణ సమితి అనే సంస్థ కృషి చేస్తోంది. అందరిలా కేవలం ప్రచారం చేసి వదిలేయడం కాకుండా.. దీనిపై ఏడాది పాటు ప్రత్యేక అధ్యయనం చేశారు. సమస్య ఎక్కడుందనేది తెలుసుకునేందుకు సర్వేను చేపట్టి.. పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు. వినాయక ప్రతిమలను తయారు చేసే వారు, వాటిని కొనుగోలు చేసి పందిళ్లలో పెట్టేవాళ్లను కలిసి మాట్లాడారు. దేశంలో ఎక్కడెక్కడ మట్టి విగ్రహాలను ఎక్కువ వినియోగిస్తున్నారనే విషయం తెలుసుకుని.. ఆయా ప్రాంతాలకు వెళ్లారు. ఎలాంటివి తయారు చేస్తున్నారు.. ఉత్సవాల నిర్వాహకులు ఎలాంటి ప్రతిమలు కోరుకుంటున్నారు.. వంటి అన్ని విషయాలనూ తెలుసుకుని రంగంలోకి దిగారు.

- ఈనాడు, అమరావతి

అందంగా తీర్చిదిద్దుదాం.. మార్పు తీసుకొద్దాం...

- మట్టి గణపతిపై అధ్యయనం
- ఏడాది పాటు సర్వే చేసిన స్వచ్ఛంద సంస్థ



ప్లాస్టరాఫ్ పారిస్ బొమ్మలకు రంగులే ప్రధాన ఆకర్షణ. ఈ రంగులే ప్రధాన కాలుష్యకారకాలు. అదే మట్టి ప్రతిమలపై వేసే రంగులు అంత ఆకర్షణీయంగా కనిపించవు. అందుకే.. సహజసిద్ధ రంగులను చిక్కగా తయారుచేయించి ఆకర్షణీయంగా గణపతి బొమ్మలకు అద్దుతున్నారు. దీనికోసం హైదరాబాద్‌లోని హోంసైన్స్ కళాశాల శారదాదేవి సహకారం తీసుకుంటున్నారు. విగ్రహం మొత్తం రంగులు పూయకుండా కిరీటం, గణపతి ప్రతిమపై ఉండే ఆభరణాలు, పంచెకు మాత్రం రంగులు వేసి.. మిగతా శరీరమంతా మట్టి ఉంచుతున్నారు. ఈ రకమైన రంగులు వేయడంతో.. బొమ్మ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది.

విజయవాడకు చెందిన రఘురామ్ మాగులూరి లండన్‌లో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలో మాస్టర్స్, ఎంబీఏ పూర్తి చేశారు. ఈయనకు మొదటి నుంచి పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏదైనా చేయాలనే భావనతో ఉండేవారు. అనుకున్న లక్ష్యం దిశగా సాగేందుకు.. ఏడుగురు స్నేహితులతో కలిసి పర్యావరణ పరిరక్షణ సమితికి ఏర్పాటు చేశారు. ఈ స్వచ్ఛంద సంస్థలో ప్రస్తుతం 20 మంది సభ్యులున్నారు. పర్యావరణానికి ఎన్నిరకాలుగా హాని జరుగుతోందో గుర్తించి.. దానికి అడ్డుకట్ట వేసే చర్యలను చేపట్టడమే వీరి ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగానే ప్రస్తుతం మట్టి గణపతి ప్రతిమల వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తూ.. అధ్యయనం చేశారు. అయితే.. వీరి అధ్యయనం పూర్తయ్యే సరికే ఏప్రిల్ దాటిపోయింది. అందుకే వచ్చే ఏడాది నగరంలో వినియోగించే విగ్రహాలన్నీ మట్టివే ఉండేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఏడాది కూడా మూడు అడుగుల నుంచి ఏడు అడుగుల ఎత్తైన 350 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు. వీటిని కనీస ధరలకు ఇస్తున్నారు. రెండు వేల చిన్న విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. నగరంలోని హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ముందుకొచ్చి తాము 500 విగ్రహాలను పంపిణీ చేస్తామంటూ చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసే విగ్రహాల మాదిరిగా ఆకర్షణీయంగా ఉండేలా వీటిని రూపొందిస్తున్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డు వద్ద రైవస్ కాలువ వంతెన పక్కన ఈ మట్టి ప్రతిమల కేంద్రం ఏర్పాటు చేశారు.

అధ్యయనానికి ఏడాది సమయం..

మట్టి గణపతి ప్రతిమల వినియోగాన్ని పెంచేందుకు ఏం చేయాలనే దానిపై ఏడాది సమయం వీరు కేటాయించారు. విజయవాడలో పందిళ్లు ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించే వారందరినీ కలిశారు. వారి అభిప్రాయాలను తీసుకున్నారు. 'మా బొమ్మ అందంగా, ఆకర్షణీయంగా ఉండాలి. ఏడాది పాటూ చుట్టుపక్కల అంతా చెప్పుకోవాలి.. అలా మట్టి బొమ్మను చేసి ఇవ్వగలిగితే మాకేం అభ్యంతరం లేదు.' అంటూ పందిళ్ల వారంతా ఒకే మాట చెప్పారు. మట్టి వినాయకుడిని పెట్టాలనే సంకల్పం ఉన్నా.. పోటీ నేపథ్యంలో చేయలేకపోతున్నారని గుర్తించారు. మట్టి విగ్రహాలు తయారుచేసే వారిని కలిసి వాళ్ల బాధలు తెలుసుకున్నారు. ప్లాస్టరాఫ్ పారిస్‌తో బొమ్మ అయితే అచ్చులు తీసి కలిపేస్తే సరిపోతుంది. అదే మట్టి బొమ్మ అయితే.. చేయడానికి, ఆరేందుకు ఎక్కువ సమయం పడుతుంది. ఇవన్నీ భరించడం తమవల్ల కాదని వాళ్లు తేల్చేశారు. దీంతో మట్టి ప్రతిమలను ఎక్కడ ఎక్కువ వినియోగిస్తున్నారు, తయారుచేస్తున్నారనేది తెలుసుకుని అక్కడికి వెళ్లారు. హైదరాబాద్, కటక్, కోల్‌కతా వంటి ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. ఈ ఏడాది ఏడడుగుల మట్టి ప్రతిమలను తెలంగాణలోనివికారాబాద్ సమీపంలోని చేపలగూడెం అనే ఊరిలో తయారు చేయించి తీసుకొచ్చారు. మట్టిబొమ్మలను సైతం ప్లాస్టరాఫ్ పారిస్ కంటే అద్భుతంగా తీర్చిదిద్దగలిగితే చాలనేది సమితి అధ్యయనంలో తేలింది. మొత్తం ఎనిమిది రకాల పద్ధతుల్లో తయారుచేస్తున్నారని గుర్తించి, వీటిలో విజయవాడకు అనుకూలంగా ఉండేలా మౌల్డింగ్ పద్ధతిని ఎంచుకున్నారు.



ప్రతిమలను పరిశీలిస్తున్న పోలీస్ కమిషనర్ సవాంగ్



పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు

ప్రత్యేకంగా శోభాయాత్ర..

మట్టి బొమ్మలను ఏర్పాటు చేసేవారందరితో విజయవాడలో ప్రత్యేకంగా శోభాయాత్రను ఏర్పాటు చేయాలనే యోచన చేస్తున్నారు. ఇప్పటికే నగర పోలీసు కమిషనర్ గౌతమ్‌సవాంగ్ దృష్టికి సైతం ఈ విషయం తీసుకెళ్లారు. ఆయన కూడా పర్యావరణ హితానికి తన సహకారం అందిస్తానంటూ సానుకూలంగా స్పందించారు.

అంతా ఆసక్తి చూపుతున్నారు..

- రఘురామ్ మాగులూరి, సమితి వ్యవస్థాపకుడు

మట్టి విగ్రహాలంటే అంతా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే.. నా సొంత డబ్బులు వెచ్చించి ఈ ఏడాది కష్టమైనా చేస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి చేసిన ధరకు వినియోగదారులకు ఇచ్చేసి, పనివాళ్లకు నష్టం లేకుండా చేయగలిగితే చాలు. విజయవాడలో ప్రతి పందిరిలో మట్టి బొమ్మలు ఉండేలా చూడాలనేది మా సంకల్పం. కచ్చితంగా వచ్చే ఏడాది చేరుకుంటాం. ప్రజలందరినీ మళ్లీ ప్రకృతిలోనికి తీసుకెళ్లాలనేదే మా లక్ష్యం.



చెయ్యేస్తే.. చెడుగుడే

- మగువలకు స్వీయరక్షణపై ప్రత్యేక శిక్షణ
- విజయవాడ పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహణ

పటమట, న్యూస్‌టుడే

ప్రస్తుతం మహిళలు రోడ్డు మీద ఒంటరిగా నడిచి వెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. ఎటు నుంచి ఎవరు వచ్చి ఏం చేస్తారోనని ఆందోళన చెందుతున్నారు. గొలుసు దొంగతనాల జోరుతో పక్కన నుంచి ద్విచక్రవాహనం వెళ్తుంటే వెన్నులో వెణుకుపుడుతోంది. గొలుసు దొంగతనాలు ఒక్కటే కాదు.. ప్రేమించమని వెంట పడి వేధించడం.. దాడి చేసేందుకు ప్రయత్నించడం.. దోపిడీకి పాల్పడడం.. అసభ్యంగా ప్రవర్తించడం.. ఇలా అనేక సమస్యలను మహిళలను ఎదుర్కొంటున్నారు. వాటి నుంచి రక్షణ పొందాలంటే మహిళలకు స్వీయరక్షణ పద్ధతులపై అవగాహన అవసరం. ఈ నేపథ్యంలో రాజధాని నగరం విజయవాడను నేర రహితంగా తీర్చిదిద్దేందుకు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను రూపుమాపేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలో మహిళల సమస్యల పరిష్కారం, మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా మిత్రను ఏర్పాటు చేశారు. ఈవ్‌టీజింగ్‌ను రూపుమాపేందుకు ఈవ్‌టీజర్లను పట్టుకుని వాసవ్య మహిళా మండలిలో కౌన్సెలర్ల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. మహిళలు ఎటువంటి పరిస్థితి ఎదురైనా తమను, తాము రక్షించుకునేందుకు స్వీయరక్షణ పద్ధతులను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని వాసవ్య మహిళా మండలి, పోలీసులు గుర్తించారు. మండలి అధ్యక్షురాలు చెన్నుపాటి విద్య, పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ సంయుక్త ఆధ్వర్యంలో యాక్సిస్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణ సహకారంతో తొలుత మహిళా మిత్ర సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వారి ద్వారా సమాజంలోని విద్యార్థినులు, మహిళలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. రుద్రమ్మ దేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన అంతర్జాతీయ బంగారు పతక విజేత బ్లాక్ బెల్ట్ ఆరో డాన్ (కాయ్) మాస్టర్ లక్ష్మీ, నేషనల్ చీఫ్ కోచ్, బ్లాక్ బెల్ట్ ఏడో డాన్ (కాయ్) మాస్టర్ రవి మహిళా కానిస్టేబుళ్లకు మెలకువలు నేర్పిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో కూడా అవగాహన, స్వీయరక్షణ పద్ధతులపై శిక్షణఏర్పాటు చేస్తున్నారు.



ఇలా కొడితే.. పడిపోవాల్సిందే..

వివిధ పద్ధతులపై శిక్షణ..

రోడ్డు మీద నడిచి వెళ్తున్నప్పుడు ద్విచక్రవాహనంపై వచ్చి ఎవరైనా గొలుసు లాగడానికి ప్రయత్నిస్తే, వారి నుంచి రక్షణ ఎలా పొందాలి, బస్సులో నిలబడినప్పుడు పోకిరీలు వెకిలి చేష్టలు చేస్తే వారికి ఎలా బుద్ధి చెప్పాలి, చున్నీతో ఉచ్చు బిగించినప్పుడు, మన ప్రాణాన్ని ఎలా రక్షించుకోవాలి, వెనుక నుంచి వచ్చి ఎవరైనా పట్టుకుంటే ఎలా తప్పించుకోవాలి, అత్యవసర సమయాల్లో మన చేతిలో ఉన్న గొడుగుతో ఎలా రక్షణ పొందాలి, కత్తి పెట్టి బెదిరిస్తే ఎదురుదాడి ఎలా చేయాలో సులువైన మార్గాల్లో మాస్టర్లు లక్ష్మి, రవి శిక్షణ ఇస్తున్నారు.



మెడలో గొలుసు లాగితే.. ఇలా పంచ్ ఇవ్వాలి..

ఎంతో ఉపయోగకరం

- ఎస్.రమ్య, మహిళా కానిస్టేబుల్, సత్యనారాయణపురం

ఆత్మరక్షణ మెలకువలు మహిళలకు చాలా ఉపయోగకరం. ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. సమాజంలో ప్రస్తుతం మహిళలు తమకు ఆపద ఎదురైనప్పుడు ఎలా రక్షించుకోవాలో వాటిని చక్కగా నేర్పించారు. ఈ అంశాలన్నింటిని నేర్చుకోవడంతో పాటు తమ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మహిళలకు, పాఠశాలల్లో తర్ఫీదు ఇస్తాం.

మలేషియాలో ప్రత్యేక శిక్షణ పొందా

- ఎన్.లక్ష్మీ, శిక్షకురాలు

మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్‌లో జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలు సాధించినప్పుడు లభించిన ఆనందం కంటే, లక్షలాది మంది మహిళలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. మాస్టర్ రవి సహకారంతో ఇప్పటి వరకు 15 లక్షల మందికి ఆడపిల్లలు, మహిళలకు శిక్షణ ఇచ్చాం. ర్యాగింగ్ చేసినా, ఆకతాయిలు వేధించినా, దాడులు చేసినా వారి నుంచి ఎలా రక్షణ పొందాలో మెలకువలు నేర్పిస్తున్నాం. దీనిపై మలేషియాలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాం. వాసవ్య మహిళా మండలి కంకణం కట్టుకొని, పోలీసు శాఖ వారి సహకారంతో మహిళా మిత్ర సభ్యులకు ఇటువంటి శిక్షణ ఇవ్వడం హర్షణీయం.

పోలీస్ అకాడమీలోనూ శిక్షణ ఇచ్చాం

- చందు శ్రీనివాస్, ఛైర్మన్, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ

ఆత్మరక్షణ పద్ధతులపై పోలీస్ అకాడమీలో గత పదిహేనేళ్ల నుంచి శిక్షణ ఇస్తున్నాం. హైదరాబాద్‌లో షీ టీమ్ సభ్యులకు, ఐటీ కంపెనీలు, కళాశాలలు, పాఠశాలలు, బ్యాంకులు, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. నాగార్జున విశ్వవిద్యాలయంలో 1600 మంది హాస్టల్ పిల్లలకు శిక్షణ ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా విజయవాడలో మహిళా మిత్ర సభ్యులకు శిక్షణ ఇస్తున్నాం. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థినులకు శిక్షణ ఇవ్వాలనుకుంటున్నాం. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సహకారం ఉంటే ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వవచ్చు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

టాటా మోటార్స్ ఫైనాన్స్ వారి విజయవాడ, వైజాగ్, రాజమండ్రి, నెల్లూరు, తిరుపతి Used వెహికల్స్ యొక్క బహిరంగ వేలము విజయవాడలో హోటల్ మనోరమలో 22-8-17న జరుపబడును. వాహనాల వివరాలు: టాటా ఏస్, ఇండికా, LPT: లారీలు, సంప్ర: ✆ 9133604568, 9920327058, 9885843173, 9177492599, cartrade.com.

BUSINESS SERVICES

READYMADE & TEXTILES

బ్లౌజు బిట్స్
2×2 జకార్డ్ .80cm ~~127/-~~ 50/-
లోటస్ పట్టు .80cm - 3 పీ. 100/-
మంగళగిరి జకార్డ్ .80cm - 60/-
లేటెస్ట్ మోడల్స్‌లో గోల్డ్ టిష్యూ జకార్డ్
కలంకారీ, పోచంపల్లి
సూర్య కట్ పీసెస్
కళానికేతన్ ప్రక్క సందు, బందరురోడ్, VJA-10
ఫోన్: 0866-2483922/23

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. 88972 67259.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57528.

SERVICES

GST, రిటర్నులు, రిజి వేబిల్లు, PAN, లేబరు కొరకు BK ట్యాక్స్, కన్సల్టెంట్, GST శిక్షణ రుసుము కేవలం 500/- ✆ 99087 28808

EDUCATION

DISTANCE EDUCATION

Admission Notification: Direct Final Year to Degree & PG (All Courses), Diploma All. Exams Shortly ✆ 8801138000/ 7416256291

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

REAL ESTATE

A.P.రాజధాని , రైతులకు, పూలింగ్‌లో ఇచ్చిన ప్లాట్లు గ॥9000/- కమర్షియల్ గ॥. 12,200/- రాజధానికి 5kmలో గ॥5000/- మంగళగిరిలో గ॥15000/-. ✆ 93939 30419.

FLAT FOR SALE

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ప్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

నిడమానూరు: Highway కు వాక్‌బుల్‌గా E/F, ఫర్నిష్ 2 BHK (880 + 200 S.Ft) Flats 40 చ॥గ॥లతో అన్ని సౌ॥తో ✆ 94401 90273, 94401 51423.

పోరంకి – నిడమానూరు రోడ్డుకు ఆనుకుని N&E ఫేసింగ్, ఫర్నిష్ 2 BHK (1270 S.Ft) & 3 BHK (1620 S.Ft) Flats అన్ని సౌ॥తో అమ్మకం. ✆ 98499 97575.

2BHK Budjet Flats in Ramavarappadu & Nidamanuru for Sale. Loan Facility available. ✆ 91004 42651, 91004 42642.

1 BHK Flat, 450 SFT ఎ @ రైల్వేస్టేషన్‌కు 1.5 KM దూరంలో, అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. Contact: Dr.Racky: 9885335459

ప్రసాదంపాడు St.Anns స్కూల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK 805 S.Ft. బైక్ పార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధం. కేవలం 28 లక్షలకే. ✆ 97054 14445.

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.

PLOT FOR SALE

కృష్ణాజిల్లా, అమరావతికి దగ్గర, కంచికచర్ల సమీపములో చ.గ. 2000/- రూ. నుండి పూర్తి డవలప్‌మెంట్స్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ Reg. ✆ 81431 13399.

Vijayawada: అమరావతి AP CRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల Mega వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎ॥ల Lay అవుట్ మధ్యగా Kaza Toll గేట్ నుండి సెక్రటేరియట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ Road కలదు) 183 & 1000 చ॥గ॥లలో Plots & Villas 50% LIC Loan సౌ॥తో అమ్మకం. ✆ 90596 95755.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

ఫ్లాష్... ఫ్లాష్.. అమరావతి & ORR కు దగ్గర 100 చ॥గ॥ 3.50 లక్షలు & గన్నవరం, నూజివీడులలో GPA - CRDA ప్లాట్లు కలవు. ఓపెనింగ్ ఆఫర్ 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ✆ 89858 22844.

ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్, IT మేధ, ORR జంక్షన్‌కి దగ్గర్లో నివాసాలు, విద్యాసంస్థలకి మధ్య చ॥గ॥ 6,000/- & 8,000/- మాత్రమే. ✆ 77801 60699, 98496 51607.

అమరావతి – విజయవాడ రహదారిలో మద్దూరు గ్రామ కంఠంకంలో ఇన్నర్‌రింగ్ రోడ్‌ను ఆనుకొని, పూలింగ్ ల్యాండ్, సచివాలయానికి అతి దగ్గరలో CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. 98481 84569.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹ 700/-
(5 Lines)
BLACK & WHITE CLASSIFIED
₹ 600/-
(5 Lines)
PH: 80087 09525
80080 12644
80087 09526
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

REPAIRS

కేశవ ఎలక్ట్రానిక్స్ Samsung, Sony, LG, LED, LCD అన్ని కంపెనీల TVలను మీఇంటి వద్దనే రిపేరు చేయబడును మరియు అమ్మబడును/ కొనబడును. ✆ 93932 63555.

TO-LET

3 BHK Duplex House Fully Furnished with 3 A.C, Bhavanipuram, Vijayawada. ✆ 94403 15455.

JOBS

Wanted Office Executive Female. Qly: Deg, Good C/M Skills. Good Looking. Wanted Plant & Machinery Mechanical Eng with Diploma 3 to 5Yrs Exp, in Construction Field with Good Knowledge in Commercial/Industrial Projects. Interview on 21-8-2017 CV2 hr@rtechpl.com. Ph: 08645-274126, 274127.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా Male/Female మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 94907 89174, 91332 95777.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి కంకిపాడు, చినఓగిరాలలో ఉన్న రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్ముటకు టీమ్‌లీడర్స్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్. ✆ 86860 23039.

విజయవాడలో నూతనముగా ప్రారంభించనున్న Training Instituteలో Revit, Arcgis, Etabs, Erdas, Softwares Teaching కొరకు తెలిసిన స్త్రీ/పు కావలెను. వయస్సు పరిమితి లేదు. సంప్ర॥ ✆ 73370 50533.

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు కిచెన్ సూపర్‌వైజర్స్ కావలెను. వయస్సు 30 to 50 సంవత్సరాలలోపు. సంప్ర: 99498 45000.

Wanted Centre Associate at Grow PWD VIJ, Preferable MSW (or) 2 + Exp in Marketing. vacancys.india@gmail.com ✆ 70329 01647.

Sales Executives with at least 2 Years experience in any Consumer Durable Product. Should have fluency in MS Word & MS Excel. Two Wheeler with Licence. Contact: Feather Lite, Nandamuri Road, Behind MBS Jewellers, M.G. Road, Vijayawada. On Tuesday, 22nd Aug. 2017 ✆ 98666 33048.

Wanted Front Office Executives, Stewards & Captains for 3 Star Hotel in Vijayawada. Phone. 88855 12491.

Wanted Teachers. High School Hindi, Social Studies & Primary English. NBL Jain School, Vijayawada-1. ✆ 0866 - 2560490, 83339 32485.

Required Male Office Assistants and Telecallers for Education Institute. Call: 89771 73173.

Accountant (Sr/ Jr) HR Exe/ Store Manager/ Civil Engineers/ Hardware/ Net Working/ Telecallers/ Sal: 7K to 35K. ✆ 0866-6641333.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలో మీ ఖాళీ టైంలో 3 లేక 4 గంటలు Work చేస్తూ 15,000 సంపాదించే అవకాశం. Age: 20+ ✆ 90141 54444.

అంపాపురం, జూపూడి రిలయన్స్ పెట్రోల్ బంక్స్‌లో పనిచేయుటకు షిఫ్ట్ సూపర్‌వైజర్స్, DSM హ్యాండీ మాన్స్ కావలెను. ఆకర్షణీయ జీతం. ✆ 70131 04547, 87900 53030.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు సెక్యూరిటీలో అనుభవము కల్గిన ఫీల్డు ఆఫీసర్ కావలెను. ✆ 94944 59109, 94412 00297.

Wanted Lady Teachers 6th-10th, Social & English ★ ఆయాలు కావలెను. Ideal English Medium School, Ramanatham Street, Kasturibaipet, VJA-10 ✆ 0866-6615151.

గృహిణులకు, మహిళలకు మాత్రమే. డిగ్రీ/ పీజి, 30 - 50 సం. లోపు (P/F), విజయవాడ ఆఫీసునందు మీకు నచ్చిన పనివేళలలో. Sal/ Inc. ✆ 99855 52727.

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలో పనిచేయుటకు Drivers కావలెను. Contact: 92464 55455.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

బ్యాంకు అనుబంధ సంస్థలో పని॥ డేటా ఎంట్రీ అ॥ 10K, సాఫ్ట్‌వేర్ కం.లో H.R Fre./ Exp. 10 to 20K., ఫ్రంట్ ఆఫీస్ - 12K, S/W డెవలపర్స్ M.C.A, B.Tech (All) - 15K, అకౌంటెంట్స్ - 20K, హౌస్ కీపింగ్, సూ॥వై॥ ✆ 95058 38531.

ప్రముఖ IT కంపెనీ నందు వర్క్ చేయుటకు డిగ్రీ అర్హత, కంప్యూటర్ నాలెడ్జి కలిగిన Male అభ్యర్థులు కావలెను. 80084 79479.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

ఇబ్రహీంపట్నంలో ప్రముఖ HP పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు పంపు బాయ్స్, లేడీస్ కావలెను. ఏదైనా బంకులో పనిచేసిన వార్కి ప్రాముఖ్యత. ✆ 99595 52902.

వివిధ కంపెనీల పెయింట్స్ సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Q: 10th/ Inter, జీతం: 7,500/- ✆ 98850 51226.

విజయవాడ C.M.R ఎంటర్ ప్రైజెస్‌లో పనిచేయుటకు అనుభవం గల డెలవరి బాయ్స్ మరియు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన డేటా ఆపరేటర్ కావలెను. ✆ 88976 65542.

విజయవాడలో రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు అనుభవం గల సీనియర్ అకౌంట్స్ మేనేజర్ కావలెను. ✆ 88856 85599.

ప్రముఖ ఆర్కిటెక్ ఆఫీసులో పనిచేయుటకు B.Tech Civil చదివి Auto CAD సివిల్ తెలిసిన, అనుభవం ఉన్నా/ లేని అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 7396608891.

ప్రముఖ ఆటోమొబైల్ ఫైనాన్స్ కం.లో పనిచేయుటకు లేడి టెలికాలర్. అ: ఇంటర్/ డిగ్రీ, సేల్స్ ఎగ్జిక్యూటివ్ (2 వీలర్, 4 వీలర్ బిజినెస్ కోసం) అ: డిగ్రీ విత్ 2 వీలర్ కలిగి ఉండాలి. సంప్ర: కీర్తి ఫైనాన్స్, 1వ లైను, భావాజీపేట, విజయవాడ-3, సంప్ర: 91330 25777, 92469 22778.

DRIVERS

విజయవాడలోని Air Port నందు పనిచేయుటకు టాక్సీ బాడ్జ్ & ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌తో అనుభవం గల డ్రైవర్లు కావలెను. వసతి కలదు. ✆ 0866 - 2554501.

SECURITY GUARDS

విజయవాడ, బెంజిసర్కిల్ దగ్గరలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీ: 12 గం. - 10 వేలు, 8 గం. - 7,500/- & సూపర్‌వైజర్స్ సంప్ర. ✆ 77996 54555/ 98856 94555.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/- 10-9 & 15-9 ★ కాశి మినిటూర్, కాశి, ప్రయాగ. 3 రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567

FOR ADVERTISEMENT ENQUIRY
Cell : 80087 09525
80080 12644
80087 09526
Ph : 2494900
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈక్వెస్టరియన్ పోటీల్లో పోరంకి విద్యార్థి సత్తా


ద్వితీయ స్థానంలో నిలిచిన రామ్‌సుందర్

పెనమలూరు, న్యూస్‌టుడే : తెలంగాణ స్టేట్ ఈక్వెస్టరియన్ అసోసియేషన్, హైదరాబాద్ పోలో క్లబ్‌లు సంయుక్తంగా ఆదివారం హైదారాబాద్‌లో నిర్వహించిన ఈక్వెస్టరియన్ పోటీల్లో నగర ఎన్‌సీసీ విద్యార్థి తోటకూరరామ్‌సుందర్ ద్వితీయ స్థానం సాధించాడు. పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. హార్స్‌షో-షో జంపింగ్ (జూనియర్స్) విభాగంలో రామ్‌సుందర్ ఈ విజయాన్ని సాధించాడు. నిర్దేశించిన సమయంలో అతను తనకు గుర్రంతో 10 హార్డిల్స్ దాటడంతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. హైదారాబాద్‌కు చెందిన ఎన్‌సీసీ విద్యార్థి ప్రథమ స్థానం దక్కించుకొన్నాడు. విజయవాడ-3(ఎ) ఆర్అండ్‌వీ రెజిమెంట్ ఎన్‌సీసీ విభాగానికి చెందిన రామ్‌సుందర్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చెన్నై, విజయవాడ, హైదారాబాద్ లలో అతను శిక్షణ తీసుకొన్నాడు. రామ్‌సుందర్ స్వగ్రామం పోరంకి. ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి మృత్యుంజయ్ ఇతనికి మార్గదర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విజేతతో పాటు తల్లితండ్రులు తోటకూర సూర్యనారాయణ, గౌతమిలను నగరానికి చెందిన పలువురు ప్రముఖులు ఆదివారం అభినందించారు.

నిరాడంబరతకు నిదర్శనం గౌరంగబాబు


గౌరంగబాబును సన్మానిస్తున్న సంఘం సభ్యులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: తెదేపాను స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకూ పార్టీకి ఎనలేని సేవలందించిన యలమంచిలి గౌరంగబాబు నిరాడంబరతకు నిదర్శనమని వక్తలు కొనియాడారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన ఆయనను కమ్మ విద్యార్థి సహాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సిద్ధార్థ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెదేపాలో కార్యకర్తగా చేరిన ఆయన ప్రస్తుతం ఉన్నతస్థాయికి చేరుకున్నప్పటికీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుండటం అభినందనీయమన్నారు. సంఘం కోశాధికారి చనుమోలు కృష్ణారావు మాట్లాడుతూ తెదేపాలో కీలక పదవుల్లో పనిచేసిన ఆయనకు ముఖ్యమంత్రి సరైన సమయంలో సముచిత స్థానాన్ని అప్పగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈసందర్భంగా గౌరంగబాబు మాట్లాడుతూ దుర్గమ్మకు సేవ చేసుకునే అవకాశాన్నిచ్చిన ముఖ్యమంత్రి ఆశయాలకు తగ్గట్లుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రేషను డీలర్ల ఖాళీల భర్తీకి రాత పరీక్ష

విజయవాడ సబ్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడ రెవెన్యూ డివిజను పరిధిలోని 42 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియమకానికి ఆదివారం విజయవాడలో నిర్వహించిన రాత పరీక్షకు 312 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఫలితాలను సాయంత్రం వెల్లడించగా, 190 మంది ఇంటర్వ్యూలకు అర్హత సాధించారు. డివిజను పరిధిలోని 57 దుకాణాలకు డీలర్లను నియమించాలని నోటిఫికేషను విడుదల చేయగా, 42 దుకాణాలకు మాత్రమే అభ్యర్థులు దరఖాస్తులు దాఖలు చేశారు. మిగతా 13 దుకాణాలకు ఎవరూ రాలేదు. 42 దుకాణలకు సంబంధించి మొత్తం 383 మంది దరఖాస్తు చేశారు. విజయవాడ లబ్బీపేటలోని దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఆదివారం రాత పరీక్ష నిర్వహించగా 312 మంది హాజరయ్యారు. 71 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల ప్రక్రియను ఆర్డీఓ ఎస్. హరీష్ ఆద్యంతం పరిశీలించారు. 5 గురు తహసీల్దార్లు, ఇద్దరు ఎ.ఎస్.ఒ.లు, పలువురు డీటీలు పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు. అర్హత సాధించిన 190 మందికి సోమవారం ఇంటర్వ్యూలను నిర్వహిస్తారని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

సమస్య పరిష్కారానికి ఉద్యమించాలి



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర నాయకుడు అజయ్‌కుమార్

పటమట, న్యూస్‌టుడే: ఉద్యమాల ద్వారానే తమ హక్కులను, డిమాండ్లను సాధించుకోగలమని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఏపీఆర్‌పీఏ) రాష్ట్ర నాయకులు పి.అజయ్‌కుమార్ అన్నారు. సంఘం కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశం ఆటోనగర్ బస్‌స్టాండ్ సమీపంలోని సాయిబాబా కల్యాణమండపంలో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అజయకుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల ఐక్యతను దెబ్బతీసేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని, ఇతరులు చెప్పే మాటలను నమ్మవద్దని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్నమైన పోకడలను అవలంబిస్తూ ఏపీఆర్‌పీఏ చేస్తున్న ఉద్యమాన్ని, పెన్షనర్ల ఐక్యతను భంగపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. సీబీటీ సమావేశాల్లో కమ్యుటేషన్, ఆర్‌టీసీ సౌకర్యాల పునరుద్ధరణ, కమ్యూటేషన్ కాలం 15ఏళ్లు పూర్తయిన వారందరికీ తిరిగి పూర్తి పెన్షన్ పునరుద్ధరణకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు కేంద్ర కమిటీ తెలిపిందన్నారు. కానీ అమలుకు ఆదేశాలు ఇవ్వడం లేదని, భవిష్యత్తు ఉద్యమాల ద్వారానే వీటిని సాధించుకోగలమన్నారు. ఏపీఆర్‌పీఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.ప్రభుదాసు, ఎన్.ఎ.శాస్త్రి మాట్లాడుతూ ఈ నెల 30న ఈపీఎఫ్ కార్యాలయాల వద్ద ధర్నాలను నిర్వహించి వినతిపత్రాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబరులో విశాఖపట్నంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబరు 9, 10, 11 తేదీల్లో దిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు ఎన్.పాత్రుడు, కె.జీవరత్నం, బీవీరావు, పి.నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల పనిభారం తగ్గించండి

రాష్ట్ర కార్యదర్శుల సంఘం సమావేశం డిమాండ్

మంగళగిరి, న్యూస్‌టుడే: గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులపై పెరిగిన పనిభారం తగ్గించాలని కార్యవర్గ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.డి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. రాష్ట్ర కార్యదర్శుల సంఘంతో పాటు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ పంచాయతీలలో కార్యదర్శులుగా పనిచేస్తున్న అన్ని సంఘాలు ఒకే యూనియన్‌గా ఏర్పాటైనట్లు ప్రసాద్ తెలిపారు. పదోన్నతుల్లో జాప్యం, అధికారుల వేధింపులపై నాయకులు చర్చించారు. బయోమెట్రిక్ హాజరు విధానాన్ని సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రభుత్వ పాలనకు సంబంధించి అన్ని విధులు కార్యదర్శులకే అప్పగించటం వల్ల తమపై పనిభారం పెరిగిపోయిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎం.జనార్దనరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు వివిధ జిల్లా నుంచి వచ్చిన అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

'స్త్రీ, శిశు సంక్షేమశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి'

ఈనాడు, అమరావతి: స్త్రీ శిశు సంక్షేమ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టైపిస్ట్, సీనియర్ అసిస్టెంట్, పర్యవేక్షకుల ఖాళీలను భర్తీ చేయాలని, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల్లో అర్హులకు పదోన్నతులు కల్పించాలని ఆ శాఖ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. గ్రేడ్-2 పర్యవేక్షకులకు (సూపర్‌వైజర్లు) రావాల్సిన కోటా ప్రకారం వారికి గ్రేడ్-1 పర్యవేక్షకులుగా పదోన్నతి కల్పించాలని కోరింది. గుంటూరులో ఆదివారం ఈ సంఘం రాష్ట్ర కార్యవర్గ, 13 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు సభ్యుల సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు చాట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎస్‌కే మస్తాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్‌రాజు, మునిరాజు తదితరులు పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలను అనంతపురంలో నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని హెడ్‌క్వార్టర్‌కు డిప్యుటేషన్‌పై పంపడాన్ని నివారించడం, జీఓ 10లోని లోపాలు, ప్రాంతీయ(జోనల్)స్థాయి పోస్టుల్లోని వారిని బదిలీ చేస్తున్నపుడు వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాల్సిన అవసరం వంటి విషయాలపై సమావేశంలో చర్చించినట్లు ఒక ప్రకటనలో శ్రీనివాసరావు తెలిపారు.

పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి: యూటీఎఫ్

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిపడిన 10 నెలల పీఆర్సీని వెంటనే చెల్లించాలని, పింఛనుదారులకు అదనపు పింఛన్లు మంజూరు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్వయం పోషక, స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరింది. యూటీఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. జులై 2018 నుంచి 11వ పీఆర్సీ అమలు చేయాల్సిన నేపథ్యంలో 10వ పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని పేర్కొంది. మధ్యంతర కౌన్సిల్ నివేదికను ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదించారు. విద్యా ముసాయిదా చట్టం-2017 వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న మిలియన్ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు.



ట్రాలీ మీద నుంచి కిందపడిన ట్రాక్టర్

తాడు తెగింది.. తలకిందులైంది

కొత్త ట్రాక్టర్ల లోడుతో ఉన్న ట్రాలీ ఒకటి ఆదివారం విజయవాడ వైపు నుంచి ఏలూరు వైపు 16వ జాతీయ రహదారిపై ప్రయాణిస్తోంది. ఈ వాహనం హనుమాన్‌జంక్షన్ శివారు చేరుకునే సరికి ట్రాక్టర్లన్నింటికి కలిపి కట్టిన తాడు తెగిపోయింది. చివర ఉన్న ట్రాక్టర్ ఒక్కసారిగా కిందకు బోల్తా కొట్టింది. గమ్యస్థానం చేరకుండానే ధ్వంసమైపోయింది. తాడు తెగిన సమయంలో సమీపంలో మరే వాహనాలు, జనసచారం లేకపోవడంతో ఎలాంటి అనర్థం వాటిల్లలేదు.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్ గ్రామీణం

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న బలరాం

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరాం ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హనుమాన్‌పేటలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో నిధులు కొరత కారణంగా పేద బ్రాహ్మణులను సహాయం అందడం లేదన్నారు. పేదరికంలో ఉన్న బ్రాహ్మణుల పట్ల వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ సహాయం అందించాలని కోరారు. కార్పొరేషన్‌కు గతంలో కేటాయించిన రూ.500 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని, సమాఖ్య సేవలను బ్రాహ్మణులంతా సద్వినియోగం చేసుకోవాలని బలరాం కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను స్వతంత్రగానే నిర్వహించాలని, బీసీ కార్పొరేషన్‌లో విలీనం చేస్తున్నారనే ప్రకటనపై బ్రాహ్మణులంతా ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం విలీన ప్రయత్నాలను విరమించుకోని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే సమాఖ్య జిల్లా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో సంఘం నాయకులు ఎం.శివరామకృష్ణప్రసాద్, కె.అజయ్‌కుమార్, జి.శ్రీనివాసరావు, జి.వాసుదేవరావు, శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట ఎక్స్‌ప్రెస్‌లకు ఆదరణ



బస్సు వద్ద ప్రయాణికుల రద్దీ

బస్టేషన్, న్యూస్‌టుడే: అవనిగడ్డ నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టేషన్‌కు కరకట్ట మీదుగా రాకపోకలు సాగిస్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. విజయవాడ, పామర్రు మీదుగా అవనిగడ్డకు ప్రయాణించాలంటే సుమారు మూడున్నర గంటల సమయం పడుతుంది. కరకట్ట మీదుగా రెండు గంటల్లోనే గమ్యానికి చేరుకోవచ్చని బత్తుల రవి అనే ప్రయాణికుడు తెలిపారు. కరకట్టకు దగ్గరగా గ్రామాలు ఉండటంతో ప్రయాణికుల ఆదరణ బాగుందని అవనిగడ్డ డిపో మేనేజర్ ఎస్. నాగభూషణం వివరించారు. ప్రయాణికులకు ప్రయాణ సమయం కలిసి రావడం, ట్రాఫిక్ ఇబ్బందులు కూడా లేకపోవడంతో ఆటోల్లో వెళ్లే వారు సైతం కట్టకట్ట బస్సులు ఎక్కుతున్నారని ఆయన వివరించారు. ప్రస్తుతం అవనిగడ్డ, పామర్రు మీదుగా విజయవాడ బందరు రోడ్‌లో ప్రయాణించే ఎక్స్‌ప్రెస్ బస్సులను తొలగించామని డీఎం చెప్పారు. అవనిగడ్డ డిపో నుంచి 14 ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నాయని, ప్రతి ఇరవై నిమిషాలకు ఒక బస్సు ఉందని వివరించారు. అవనిగడ్డలో ఉదయం 5.30 గంటలకు మొదటి బస్సు, రాత్రి 7 గంటలకు ఆఖరి బస్సు బయలు దేరుతుందని, విజయవాడ పీఎన్‌బీఎస్ నుంచి ఉదయం 5.30 గంటలకు మొదటి బస్సు, రాత్రి 8.30 గంటలకు ఆఖరి బస్సు బయలు దేరతాయని తెలిపారు.

విజయవాడలో ఈనాడు

ఉదయం 9.30 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి గాంధీనగర్ అలంకార్ సెంటరు ధర్నా చౌక్ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఏపీ శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ధర్నా.

ఉదయం 10 గంటలకు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర నూతన కమిటీ సమావేశం

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట.

'విశ్వకాంతి సందేశం'పై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీనియర్ పిరమిడ్ మాస్టర్ కేవీ రావు

ముత్యాలంపాడు(సత్యానారాయణపురం), న్యూస్‌టుడే: మనసులో ఉన్న అతీంద్రయ శక్తులను తెలుసుకోవడమే విశ్వకాంతి సందేశమని, ఇది ధ్యానం ద్వారానే సాధ్యమని సీనియర్ పిరమిడ్ మాస్టర్ కేవీ రావు(విశాఖ) పేర్కొన్నారు. ఆదివారం ముత్యాలంపాడులోని ది ఆంధ్రా అకాడమీ ఆర్ట్స్, బాలభవన్‌లో విశ్వకాంతి సందేశం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సృష్టిలో ఎన్నో జీవరాశులు సూర్య కాంతి కోసం ఎదురు చూస్తుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ విశ్వకాంతిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షులు జక్కా రాఘవరావు మాట్లాడుతూ ధ్యానం విశ్వమయం కావాలని అందుకు ప్రతి పిరమిడ్ మాస్టర్ చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరో సీనియర్ పిరమిడ్ మాస్టర్ కళ్లం రామిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల తాను అమెరికాలో ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించానని, స్థానికుల నుంచి చక్కని స్పందన లభించిందన్నారు. నిర్వాహకులు పి.వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ త్రిమూర్తి రాజు, వి.కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

సినిమాలు

ఆనందో బ్రహ్మ.. వెంకటేశ్వర ప్యాలస్, రాజకుమారి, స్వాతి, రాఘవేంద్ర, రాంగోపాల్, బాలాజీ సినీవిల్లా (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), **నిన్నుకోరి..** శకుంతల, **నక్షత్రం..** జయరాం, **Annabelle..** అలంకార్, నవరంగ్, **దండుపాళ్యం-2..** కళ్యాణచక్రవర్తి, **ప్రతిక్షణం..** స్వర్ణ ప్యాలెస్, వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), **దర్శకుడు..** వెంకటస్వర్ణ ప్యాలెస్, **నేనే రాజు నేనే మంత్రి..** అన్నపూర్ణ, శ్రీనివాసమహల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), శ్రీరామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం), **జయ జానకి నాయక..** అప్సర, సౌమ్య, నీలిమ, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), వినాయక్, విజయలక్ష్మి (కానూరు), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), శివకృష్ణ (కొండపల్లి) **లై...** శైలజ, రామకృష్ణ, **ఫిదా..** కపర్ధి,

రవీంద్రసినిమాస్ (పాయకాపురం): ఆనందో బ్రహ్మ.. జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి,

ఐనాక్స్ - రాజ్, యువరాజ్: ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): Annabelle, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి,

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): Annabelle (2D తెలుగు, ఇంగ్లీషు), ఆనందో బ్రహ్మ, బరేలీకి బర్ఫీ (హిందీ), జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా,

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): Annabelle (2D తెలుగు, ఇంగ్లీషు), ఆనందో బ్రహ్మ, Dunkirk (2D **ఇంగ్లీషు), జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా, Viceroys House (2D Eng.)**

Y. Screens: (బస్టాండ్): ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, లై,

కృష్ణానదిలో స్నానానికి దిగి విద్యార్థి మృతి


హరిప్రసాద్ మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకు వస్తున్న మత్స్యకారుడు, సహవిద్యార్థులు

అవనిగడ్డ గ్రామీణం, మోపిదేవి, న్యూస్‌టుడే: దివిసీమ ముఖద్వారం పులిగడ్డలో మోపిదేవి వార్ఫునకు సమీపంలోని కాజ్ వే వద్ద కృష్ణానదిలో ఆదివారం స్నానానికి దిగిన నలుగురు పాలిటెక్నిక్ విద్యార్థుల్లో తూపాటి హరిప్రసాద్(16) ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడని ఎస్సై మణికుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా పెద ఆరవీడు మండలం కర్రోల గ్రామానికి చెందిన తూపాటి హరిప్రసాద్ కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం రామచంద్రపురంలోని దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం(కంప్యూటర్సు) చదువుతూ అవనిగడ్డలోని బీసీ కళాశాల విద్యార్థుల వసతి గృహంలో ఉంటున్నాడు. ఆదివారం కావడంలో హరిప్రసాద్ తన మిత్రులు డి.మోహన్‌సాయి, జి.వెంకటేశ్వరరావు, ఎం.యుగంధర్‌తో కలిసి మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి వెళ్తున్నామని వసతి గృహంలోని వారికి చెప్పారు. నలుగురు కలిసి పులిగడ్డలోని కృష్ణానదిలో కాజ్‌వే వద్ద స్నానంచేయడానికి దిగారు. హరిప్రసాద్ కొద్దిలోతు ప్రాంతంలో స్నానానికి దిగి రెండు సార్లు అటూ ఇటూ గంతులు వేసినట్లుగా మిత్రులు తెలిపారు. మిగిలిన వారు కాజ్‌వేకు దగ్గరలో స్నానం చేస్తుండగా హరిప్రసాద్ కనపడకపోవడంతో వారు భయంతో కేకలు వేశారు. వెంటనే అవనిగడ్డ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందటంతో ఎస్సై మణికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని హరిప్రసాద్ కోసం మత్స్యకారులతో గాలింపు చర్యలు చేపట్టారు. డీఎస్పీ ఖాదర్ బాషా ఘటనా స్థలానికి వచ్చి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. మత్స్యకారులు పడవలో వలలతో గంటసేపుపైగా నదిలో గాలించగా హరిప్రసాద్ మృతదేహం లభించింది. హరిప్రసాద్ మృతదేహాన్ని చూడగానే సహచర విద్యార్థులు బోరున విలపించారు. అతని తల్లిదండ్రులకు సమాచారం అందించామని వారు పేర్కొన్నారు. ఈమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మణికుమార్ చెప్పారు. శవ పరీక్ష కోసం హరిప్రసాద్ మృతదేహాన్ని అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సందిగ్ధంతో పంచనామా జాప్యం

అవనిగడ్డ: హరిప్రసాద్ మరణించిన ప్రదేశం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోకి వస్తుందా లేదా మోపిదేవి మండలం నాగాయతిప్ప పరిధిలోకి వస్తుందా అనే సందిగ్ధంతో సంఘటన స్థలంలో పంచనామా నిలిచిపోయింది. తర్వాత ఆర్డీవో పి.సాయిబాబు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించారు. ఆయన వెంట వెళ్లిన ముగ్గురు విద్యార్థుల నుంచి కారణాలు తెలుసుకున్నారు. సంఘటనా స్థలం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోకి వస్తుందని చెప్పడంతో అవనిగడ్డ వీఆర్వో శేషుబాబు పంచనామాకు చర్యలు తీసుకున్నారు. మృతుడు హరిప్రసాద్ తల్లిదండ్రులు వస్తేగాని శవపరీక్ష చేయడానికి అవకాశం లేకపోవడంతో సాయంత్రం 6 గంటల వరకు వేచి చూశారు. సోమవారం శవపరీక్ష చేస్తారని ఎస్ఐ మణికుమార్ తెలిపారు.

జ్వరంతో బాలుడి మృతి

న్యూరాజరాజేశ్వరిపేటలో విషాదం

మృతదేహంతో సీపీఎం నాయకుల ధర్నా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే: ఇంటి ముందు ఆడుకుంటూ అందరినీ ఆకట్టుకునే ఆ బాలుడు.. ఉన్నట్టుండీ జ్వరం బారిన పడ్డాడు. సాధారణ జ్వరంగా భావించిన తల్లిదండ్రులు.. స్థానిక ఆర్‌ఎంపీలను ఆశ్రయించి చికిత్స అందిస్తున్నారు. కానీ నాలుగో రోజున బాలుడ్ని మంచి ఆసుపత్రిలో చూపించేందుకు ప్రయత్నించినా ఆ తల్లిదండ్రులకు ఆ బాలుడు దక్కలేదు. ఆదివారం ఉదయం మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

న్యూరాజరాజేశ్వరిపేట ప్లాట్ నంబరు 798లో నివసించే సోని, ధనుంజయలకు 10 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఒక కుమార్తె. నలుగురు కుమారులు. ధనుంజయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. నాలుగో సంతానమైన కె.యశ్వంత్(4) ఇంటి వద్దనే తల్లి వద్ద ఉంటున్నాడు. నాలుగు రోజుల క్రితం జ్వరం రావడంతో సాధారణ జ్వరంగా భావించి స్థానిక ఆర్‌ఎంపీ వద్ద చూపించారు. ఇంజక్షన్, మందులు రాసివ్వడంతో జ్వరం తగ్గింది. మళ్లీ మరుసటి రోజు జ్వరం రావడం ప్రారంభమైంది. మూడు రోజుల తర్వాత పరీక్షలు నిర్వహించాలని వైద్యుడి చెప్పిన మాటలకు సరేనని


బాలుడి మృతదేహం వద్ద తల్లిదండ్రులు

ఇంటి వద్దనే బాలుడికి వైద్యుడిచ్చిన మందులు వాడుతున్నారు. మూడో రోజు జ్వరం ఎక్కువ కావడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ రక్తపరీక్షలు నిర్వహించాలని ఆసుపత్రి వైద్యులు చెప్పడంతో డబ్బులు లేక ఇంటికొచ్చారు. మరుసటి రోజు ఉదయాన్నే ఆసుపత్రిలో పరీక్షలు చేయాలని అనుకున్నారు. అనుకోకుండా ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో బాలుడికి జ్వరం ఎక్కువై మృతి చెందాడు. సరిగ్గా ఏడేళ్ల క్రితం ఇదే కుటుంబంలో పెద్దకుమారుడైన చరణ్ కూడా జ్వరంతో మృతి చెందాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది బాలుడి ఇంటి ముందు బ్లీచింగ్ చల్లి వెళ్లిపోయారు.

సీపీఎం ధర్నా

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు తల్లిదండ్రులను పరామర్శించి, బాలుడి మృతదేహంతో న్యూరాజరాజేశ్వరిపేటలో నడిరోడ్డుపై ధర్నాకు పక్రమించారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని మండిపడ్డారు. జ్వరాలు ప్రబలుతున్నాయని హెచ్చరిస్తున్నా అధికారులు, పాలకులు స్పందించడం లేదన్నారు. ఈ బాలుడి మృతికి తెలుగుదేశం పార్టీ నాయకులు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో డి.విష్ణువర్ధన్, కె.దుర్గారావు, టి.శ్రీను, బి. రమణ, మణి తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీలతో పనులు

విచారణ నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసబాబు


విచారణ నిర్వహిస్తున్న జడ్జి శ్రీనివాస బాబు

గుడివాడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ జైలు క్వార్టర్స్‌లో నేల చదును చేసే పనులకు రిమాండ్ ఖైదీలను జైల్ సూపరింటెండెంట్ వినియోగించడం వివాదస్పదమైంది. ఇది తెలిసిన జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసబాబు ఆదివారం సబ్‌జైలును సందర్శించి పనిచేసిన వారు రిమాండ్ ముద్దాయిలా లేక శిక్షపడినవారా అనే విషయమై విచారణ నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే. . సబ్‌జైలర్ దుర్గారావు నలుగురు రిమాండ్ ఖైదీలతో ఉపకారాగారానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ సబ్‌జైలు క్వార్టర్స్‌లో ఆదివారం ఫ్లోరింగ్ మరమ్మతుల పనులు చేయించారు. కొంతమంది పాత్రికేయులు ఈ విషయంపై జైలర్‌ను ప్రశ్నించగా రిమాండ్ ఖైదీలతో ప్రభుత్వ క్వార్టర్స్‌కు మరమ్మతులు చేయించానని, ముద్దాయిలతో ప్రభుత్వ జైలు, క్వార్టర్స్‌లో పనులు చేయించుకునే ప్రొవిజన్ ఉందని తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీహెచ్ శ్రీనివాస బాబు మండల లీగల్ సెల్ సభ్యులతో కలిసి సబ్‌జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని మాధ్యమాల ద్వారా సబ్‌జైల్ ఖైదీలతో బయటపనులు చేయించుకుంటున్నారన్న ప్రచారం జరగడంతో తాను విచారణ చేపట్టానని తెలిపారు. జైల్‌లోని రికార్డులను పరిశీలించి ఖైదీలతో సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. దీనిపై మండల, జిల్లా లీగల్ సెల్‌కు తాను సేకరించిన వివరాలను సమర్పిస్తానని ఆయన వివరించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
ఆయుష్ (ఉ.9:30)
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్.వి.ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాథ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్డ్ క్రిప్స్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అష్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆఫ్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఘీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: చోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కాల్ జోన్స్ & చాక్లెట్ ఆల్మండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: రాజాబాబు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

ఉదయం: 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, మధ్యాహ్నం: 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, సాయంత్రం: 04-15 ద డార్క్ నైట్ రైజెస్, రాత్రి: 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

సంగమం వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆకట్టుకున్న గజల్ శ్రీనివాస్ గీతాలు





మాట్లాడుతున్న మంత్రి దేవినేని, గజల్స్ పాడుతున్న శ్రీనివాస్

గొల్లపూడి, న్యూస్‌టుడే: 'ఎంత పుణ్యమో గోవును పూజిస్తే... ఎంత భాగ్యమో కృష్ణమ్మను సేవిస్తే' అంటూ ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్ పాటలు వీనుల విందుగా సాగాయి. దుర్గగుడి పాలకమండలి సభ్యుడు గూడపాటి పద్మశేఖర్ ఆధ్వర్యంలో గొల్లపూడి స్నానఘాట్ ఒడ్డున సామూహిక లలితా సహస్ర నామ పారాయణ, కృష్ణానదికి హారతులు ఇచ్చే కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. అతిథిగా పాల్గొన్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున పవిత్ర సంగమం వద్ద వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించినట్లు వెల్లడించారు. మన కళలు, సంస్కృతి, సంప్రదాయాలు నేటి తరం వారికి తెలిసేలా కృష్ణా నదీ తీరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మనిషిని కట్టిపడేసే శక్తి గజల్స్‌కు మాత్రమే ఉందని, నదీ తీరాన శ్రీనివాస్ గజల్స్ ఆలపించడం సంతోషంగా ఉందన్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువన చెక్ డ్యాం, వైకుంఠపురం-దాములూరు మధ్య బ్యారేజీ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా వెల్లడించారు. గోదావరి-పెన్నా నదులను కలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గోవులను పూజించాలి, తల్లిదండ్రులను గౌరవించుకోవాలి... నదీతీర ప్రాంతాన్ని కళలకు పుట్టినిల్లుగా తీర్చిదిద్దాలని కోరారు. జడ్పీ ఛైర్మన్ గద్దె అనురాధ మాట్లాడుతూ నదులను గౌరవించుకోవడం భారతీయుల సంప్రదాయమని పేర్కొన్నారు. నిర్వాహకులు గూడపాటి పద్మశేఖర్ మాట్లాడుతూ ఏడాది క్రితం నది ఒడ్డున అమ్మవారి విగ్రహం తనకు లభించిందని, ఆ రోజునే దుర్గమ్మను పూజించుకోవాలని అనుకున్నానని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దుర్గగుడి ఛైర్మన్ గౌరంగబాబు, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, దుర్గగుడి పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. గజల్‌శ్రీనివాస్ కుటుంబసభ్యులను మంత్రి సన్మానించారు. మహిళల పెద్ద సంఖ్యలో లలితా సహస్రనామ పారాయణం చేసి దీపాలను కృష్ణానదిలో వదిలారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు

గొల్లపూడి, న్యూస్‌టుడే: జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కృష్ణా జిల్లా పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవాడ గ్రామీణ మండలం కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యదర్శుల సర్వీసు రెగ్యులరైజేషన్‌లో తాత్సారం చేయడం తగదన్నారు. గ్రేడ్-3 కార్యదర్శుల సీనియారిటీ లిస్టు ప్రకటించాలన్నారు. కార్యదర్శులను కొందరు ఎంపీడీవోలు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆనంద ఆదివారం నిర్వహణలో ఇబ్బందులను గుర్తించి పరిష్కరించాలన్నారు. కార్యదర్శుల సమస్యలపై జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతంకు సంఘం తరుపున వినతి పత్రాన్ని ఇస్తామని ప్రకటించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామన్నారు. సమావేశంలో విజయవాడ డివిజన్ అధ్యక్షుడు జి.బి.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.ఎస్.ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడు ఎం.వి.దాస్, సంఘం సభ్యులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఉద్యోగార్హులు 15 శాతమే

ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయభాస్కర్



మాట్లాడుతున్న ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయభాస్కర్

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం ఇంజినీరింగ్ పూర్తి చేసుకొని ఉద్యోగాన్వేషణలో ఉన్న విద్యార్థుల్లో పారిశ్రామిక నైపుణ్యాలు, ఉద్యోగార్హతలు ఉన్నవారు కేవలం 15 శాతం మాత్రమేనని ఏపీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ పి.ఉదయభాస్కర్ పేర్కొన్నారు. స్థానిక జీఈసీలో ఆదివారం నిర్వహించిన 16వ గ్రాడ్యుయేషన్‌డే సభా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగార్హతకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలు, పరిశ్రమలకు అత్యవసరమైన అర్హతలు ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొరవడుతున్నాయన్నారు. నేటి తరం విద్యార్థులు విద్యతో పాటు కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సాధన, సృజనాత్మకత విద్యార్థి ప్రగతికి మూలమన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, యూరోపియన్ దేశాలల్లో ప్రగతికి, అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలు ఇంకా అభివృద్ధి చెందుతూనే ఉండడానికి తేడా కేవలం సమయపాలనే కారణమన్నారు. అనంతరం పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ నాగేశ్వరరావు, సత్యనారాయణ, రామకృష్ణ, సుబ్బారావు, కేవీ.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఆటంకం లేకుండా పైవంతెన పనులు



గుత్తేదారు ప్రతినిధులకు సూచనలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కనకదుర్గమ్మ పైవంతెన పనులు దసరా ఉత్సవాలకు ఆటంకం లేకుండా నిర్ణీత లక్ష్యం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. పైవంతెన పనుల పురోగతిని ఎన్‌హెచ్ ఎస్ఈ జాన్‌మోషేతో కలిసి కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ కుమ్మరిపాలెం సెంటరు నుంచి దుర్గగుడి టోల్‌గేటు వరకు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన కూలీలను పెంచాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా పనులు మార్చి 2018 నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసేందుకు అవసరమైన ఆధునిక యంత్రాలు, అవసరమైన కూలీలను నియమించాల్సిన బాధ్యత సోమా కంపెనీ ప్రతినిధులపై ఉందన్నారు. పనుల వేగం మందగించే కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దుర్గమ్మ భక్తులతోపాటు సాధారణ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అర్బన్ తహశీల్దారు శివరావు, సోమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తక్షణ వైద్యమే పరమౌషధం

చిన్న పిల్లల్లో వచ్చే గుండె జబ్బులపై అవగాహన

విజయవాడ: చిన్నపిల్లల్లో వచ్చే గుండె జబ్బులను మొదట్లోనే గుర్తించి, వైద్యం చేయడం కంటే పరమౌషధం మరొకటి లేదని ప్రముఖ చిన్నపిల్లల గుండె వైద్యనిపుణులు ఎన్.శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. నగరంలోని గేట్‌వే హోటల్‌లో ఆదివారం రమేష్ ఆస్పత్రి ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వచ్చే గుండె జబ్బులపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుట్టుకతో గుండెకు సంబంధించి వచ్చే లోపాలు ప్రతి వెయ్యి మంది చిన్నారుల్లో ఐదు గురికి వస్తాయన్నారు. వాటిని వెంటనే గుర్తించాలని సూచించారు. రాష్ట్రంలో ఏటా 2500 మంది పిల్లలు గుండె సమస్యతో బాధ పడుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయన్నారు. వారికి వెంటనే వైద్యం అందిస్తే 60-70 శాతం మంది సాధారణ జీవితం గడుపుతారని తెలిపారు. అనంతరం కార్డియాలజీ వైద్యులు రమేష్ మాట్లాడుతూ గర్భిణులు పోషకాహారం తీసుకోవడం, ఇళ్లలో పరిశుభ్రత పాటిస్తే పుట్టుబోయే బిడ్డకు మంచిదన్నారు. కార్యక్రమంలో కేరళ, తమిళనాడుకు చెందిన గుండె వైద్య నిపుణులు, జిల్లాలోని వివిధ ఆస్పత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి



రాఘవయ్య పార్కును పరిశీలిస్తున్న కమిషనర్ జె.నివాస్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్‌పార్కు, రాఘవయ్య పార్కులను మరింత అందంగా, ఆకర్షణగా తీర్చిదిద్ది సందర్శకులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ పార్కుల్లో విద్యుద్దీపాలు, మ్యూజిక్ ఫౌంటేన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆదివారం వాటిని పరిశీలించారు. సందర్శకుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. యువత స్వీయ చిత్రాలు దిగేందుకు వీలుగా మరిన్ని పాయింట్లను అందంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

సాహితీ విలువల సమాహారమే 'మువ్వల సాహిత్య తోరణాలు'



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మీనరసయ్య, రాజగోపాల్, శివనాగిరెడ్డి తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: సాహితీ విలువల సమాహారమే 'మువ్వల సాహిత్య తోరణాలు' పుస్తక సారాంశమని కర్నాటి లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. జయంతి ప్రచురణ సంస్థ వ్యవస్థాపకులు పెరుమాళ్ల జయంతిని పురస్కరించుకుని కల్చరల్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం మువ్వల సుబ్బరామయ్య రచించిన మువ్వల సాహిత్య తోరణాలు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తండ్రి వారసత్వాన్ని సుబ్బరామయ్య పుణికిపుచ్చుకున్నట్లు చెప్పారు. నండూరి రాజగోపాల్, రచయిత సుబ్బరామయ్య, కల్చరల్ సెంటర్ సిఈవో ఈమని శివనాగిరెడ్డి, గోళ్ల నారాయణరావు, బండ్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ అడహక్ కమిటీ ఏర్పాటు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం అడహక్ కమిటీ 10 మందితో ఏర్పాటైంది. 2010 నుంచి ఎన్నికలు జరుగనందున వెంటనే ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు అడహక్ కమిటీ ఛైర్మన్ సీహెచ్.శ్రీనివాసరావు, తెలిపారు. అక్టోబర్‌లో జిల్లా స్థాయి సంఘాలను ఏర్పాటు చేసుకుని, రాష్ట్ర స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. అడహక్ కమిటీ ఛైర్మన్ సీహెచ్.శ్రీనివాసరావు, జె.సత్యనారాయణ(విశాఖ), పి.పద్మావతి(ఏలూరు), సీహెచ్.శ్రీరామ్(కృష్ణా), డి.ఎస్.ఆర్.క్రిష్ణ(గుంటూరు), ఇందిర(కర్నూలు), ఎం.శేఖర్(ఒంగోలు) మరో ముగ్గురు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

అర్హులైన యువతకు రుణాలు

విజయవాడ నగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో స్క్రీనింగ్,సెలక్షన్ కమిటీ ద్వారా అర్హుల ఎంపిక ప్రక్రియను చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన సర్కిల్-1 పరిధిలోని గాంధీజీ మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ఆయా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. 24న సర్కిల్-2 పరిధిలోని ఘంటసాల సంగీత కళాశాల ప్రాంగణంలో, 28న సర్కిల్-3 పరిధిలోని బందరురోడ్డు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణం లబ్ధిదార్ల ఎంపిక, ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని వివరించారు. ఆయా కార్పొరేషన్ల నుంచి రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న యువత తమ విద్యార్థత, ఇతర పత్రాల అసలు, నకళ్లతో హాజరు కావాలని సూచించారు.

TENTH English

PREPOSITIONS

A Preposition is a word such as in, on, at or beside that is used before a noun or a noun phrase or a pronoun to show a link with another word or phrase.

★ Study the prepositions under lined in the following sentences:

1. Vaccination protects us from many diseases.
2. A man is known by the company the keeps.
3. Foundation of a house lies below the ground level.
4. Srinidhi has no appetite for sweets.

The words from, by, below and for are prepositions.

Kinds Of Prepositions

Prepositions have different functions: to indicate time, place, movement, direction, means, manner, purpose, source, concession, etc.

Examples: 1. The train arrived on time. (Time)
2. I met Sahithi at the theatre. (Place)
3. Shirisha went to the market for fruits. (Purpose)
4. Rishita drove along the main road in a hurry. (Direction)

A. Simple Prepositions: in ★ on ★ at ★ to ★ for ★ from ★ of ★ off out ★ by ★ till ★ with ★ through, etc.

Study the following sentences and observe the prepositions used in each sentence and note the function of the prepositions given in the brackets.

1. Vaishnavi waited for the doctor till he returned. (Time)
2. Naveen left Boath for Dubai. (Place)
3. Inspite of the hurdles, Kavya succeeded in her efforts. (Concession)

B. Compound Prepositions

about ★ above ★ across ★ along ★ amidst ★ among ★ around ★ before ★ behind ★ below ★ beneath ★ beside ★ between ★ beyond ★ inside ★ out side ★ within ★ with out

Examples: 1. A narrow path ran in between the two houses.
2. The moon moves around the Earth.
3. Inside the box was a diamond studded watch.
4. I cannot allow the work to continue beyond the end of December.

It goes without saying that language is the dress of thought. As such, we express our feelings and thoughts through words. The words we use in a sentence need to be precise, accurate and forceful. So to say, prepositions are such forceful, nay powerful words which govern the entire sentence. Therefore, a thorough practice of using correct prepositions is needed for the learner.

ప్రతిభ

Nithin is fond *of* eating..

Exercise - 1

✪ *Fill in the blanks with suitable Simple Prepositions.*

1. Nithin is fond .... eating sweets.
2. English is quite different .... Telugu.
3. Malavika fell ... her bicycle and broke her leg.
4. Ashwini drove her car .... the side gate.
5. I'll return your book .... a week.

Exercise - 2

✪ *Fill in the blanks with suitable Compound prepositions.*

1. Apple and banana are .... the most popular fruits.
2. Moiz usually sits .... Saikumar in the class.
3. There is something special .... our Headmaster.
4. A new bridge is being built .... the river.
5. She looks nice .... make-up.

C. Compound Prepositional Phrases

Compound Prepositional Phrases consist of two or more words, such as due to, because of, together with, etc.

Examples:

1. The rowdy was arrested according to IPC 420.
2. I cannot see the film because a tall man is sitting infront of me.
3. Vijayendra Prasad goes to school along with Vamsi Krishna daily.
4. Ring the alarm bell in case of emergency.

✪ *Study the following compound Prepositional Phrases and note the meanings given to each of them*

Comp.Prep.Phrases	Meanings
along with	together with
on account of	because of
by means of	through the agency of
apart from	separate from
ahead of	earlier than something/ somebody
in front of	located before
in place of	as a substitute for
inspite of	disregarding the difficulty
in case of	in the event of
by way of	via
due to	on account of
for the sake of	for the good of
in addition to	added to
in accordance with	in agreement with

Examples: The thief entered the house by means of a broken window.

2. Shruthi attends special classes on Sundays in addition to regular practice.
3. We postponed our trip to Ramoji Film City due to bad weather.
4. Inspite of being rich, my neighbour is not happy.

Exercise - 3

✪ *Fill in each blank with the correct Compound Prepositional Phrases from those given under each sentence.*

1. .... his injury, Umesh will play in Sunday's match.
a) Due to b) For the sake of c) In spite of
2. He sent me some flowers .... an apology.
a) by way of b) in case of c) apart from
3. Is there parking space .... the hotel?
a) ahead of b) in front of c) along with
4. She lost her way when she went into the jungle .... firewood.
a) for the sake of b) in addition to
c) in search of

Answers

Ex-1: 1) of 2) from 3) off 4) through 5) in
Ex-2: 1) among 2) beside 3) about 4) across 5) without
Ex-3: 1-c 2-a 3-b 4-c.



రచయిత
డి.నారాయణ,
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్

ఫిజిక్స్

గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?



రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

1. ఒక వాహనం తన ప్రయాణ దూరంలోని మూడు సమ దూరాలను వరుసగా 80, 60, 30 కి.మీ. / గంట వేగంతో ప్రయాణిస్తే దాని సగటు వేగం ఎంత? (కి.మీ./గంటల్లో)
1) 60 2) 50 3) 48 4) 24

2. ఖగోళశాస్త్రంలో 'పార్‌సెక్' దేనికి ప్రమాణం?
1) దూరం 2) కాలం 3) వేగం 4) పౌనఃపున్యం

3. ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేని AC విద్యుత్‌కి సంబంధించిన అంశం?
1) వోల్టేజీ 2) కరెంట్ 3) పౌనఃపున్యం 4) పైవన్నీ

4. భూస్థావర (జియోస్టేషనరీ) ఉపగ్రహం భూమి కేంద్రం నుంచి సుమారు ఎంత ఎత్తులో ఉంటుంది?
1) 36000 కి.మీ. 2) 6,400 కి.మీ.
3) 21,000 కి.మీ. 4) 42,400 కి.మీ.

5. రేడియో రిసీవర్లలో ఉపయోగించే వలయం ఏది?
1) శుద్ధ నిరోధ వలయం 2) LC - ట్యాంక్ వలయం
3) శుద్ధ ప్రేరక వలయం
4) శుద్ధ కెపాసిటర్ వలయం

6. టెఫ్లాన్ పూత పూసిన లోహ పరికరాలను ఉపయోగించి అధిక వోల్టేజీ విద్యుత్ ప్రసారాలను నిలిపివేయకుండానే వాటిని తీసుకుని వెళ్లే తీగలను ముట్టుకుంటారు. ఎందుకంటే టెఫ్లాన్ ఒక...
1) విద్యుత్ బంధకం 2) అర్ధ వాహకం
3) విద్యుత్ వాహకం 4) అతివాహకం

7. గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?
1) పీడనం 2) ఆర్ద్రత
3) గాలి (పవన) వేగం 4) ఉష్ణోగ్రత

8. ప్రతిపాదన **(A):** పాలీవినైల్ క్లోరైడ్‌తో తయారైన రెయిన్ కోట్లను వర్షం నీరు తడపదు.
కారణం (R): పాలీవినైల్ క్లోరైడ్, నీటి మధ్య స్పర్శ కోణం 90° కంటే ఎక్కువ.
1) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ కాదు.
3) A, R రెండూ సరైనవి కావు.
4) A సరైంది. కానీ, R సరైంది కాదు.

9. శక్తి నిత్యత్వ నియమానికి ప్రతిరూపం -
1) లెంజ్ నియమం
2) ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం
3) కిర్కాఫ్ రెండో నియమం 4) పైవన్నీ

10. శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు ఘనపరిమాణం శూన్యం అవుతుంది.
2) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు పీడనం శూన్యం అవుతుంది.
3) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను పొందడం అసాధ్యం.
4) పైవన్నీ సరైనవే

11. కేంద్రక బలాలు....
1) ఆకర్షణ బలాలు 2) స్వల్ప అవధి బలాలు
3) అత్యంత బలమైన బలాలు 4) పైవన్నీ

12. రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
1) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం 4) పైవన్నీ

13. ఉష్ణశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చేది ఏది?
1) థర్మోకపుల్ 2) ఎలక్ట్రిక్ హీటర్
3) ఎలక్ట్రిక్ బల్బు 4) ఫొటో సెల్

14. స్వేచ్ఛగా కిందపడే వస్తువు...
1) మొత్తం యాంత్రిక శక్తి స్థిరం
2) స్థితిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
3) గతిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
4) 1, 3

15. ఎత్తయిన ప్రదేశం (విమానం) నుంచి చూస్తే ఇంద్రధనస్సు ఏ ఆకారంలో కనిపిస్తుంది?
1) అర్ధ వృత్తం 2) వృత్తం
3) పరావలయం 4) ఏదీకాదు

16. 40°C వద్ద ఉన్న 500 మి.లీ. నీటిని అంతే పరిమాణంలో, 70°C వద్ద ఉన్న నీటికి కలిపితే ఫలిత ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) 110° C 2) 55°C 3) 40°C 4) 65°C

17. ఒక వ్యక్తికి సరైన దృష్టి కోసం డాక్టర్ +2D కటకం వాడమని సలహా ఇచ్చారు. అది ఏ రకమైన కటకం? దాని నాభ్యాంతరం ఎంత?
1) కుంభాకార, 100 సెం.మీ.
2) పుటాకార, 10 సెం.మీ.
3) కుంభాకార, 50 సెం.మీ.
4) పుటాకార, 50 సెం.మీ.

18. కాంతి విరళ యానకం నుంచి సాంద్రతర యానకంలోకి ప్రసరిస్తే, దాని తరంగదైర్ఘ్యం (λ), పౌనఃపున్యం (υ) విలువలు ఏ విధంగా ఉంటాయి?
1) λ, υ రెండూ పెరుగుతాయి
2) λ పెరుగుతుంది, υ స్థిరం
3) λ తగ్గుతుంది, υ స్థిరం
4) λ, υ రెండూ తగ్గుతాయి

19. వస్తువు గతిజ శక్తి వేటిపై ఆధారపడుతుంది?
1) ద్రవ్యరాశి, ఎత్తు 2) వేగం, కాలం
3) ఎత్తు, త్వరణం 4) ద్రవ్యరాశి, వేగం

20. సమ వేగంతో వెళ్లే వస్తువు ....
1) చలన దిశ స్థిరం, వడి అస్థిరం
2) వడి స్థిరం, చలన దిశ అస్థిరం
3) వడి, చలన దిశ రెండూ అస్థిరం
4) వడి, చలన దిశ రెండూ స్థిరం

21. మానవుడి గుండె సగటున నిమిషానికి 75 సార్లు కొట్టుకుంటుంది. అయితే దాని స్పందన పౌనఃపున్యం ఎంత? (హెర్ట్జ్‌లలో)
1) 1.25 2) 3.25 3) 4.25 4) 2.25

22. R నిరోధం ఉన్న n నిరోధాలను సమాంతరంగా కలిపితే, ఫలిత నిరోధం...
1) nR 2) n^2 R 3) $\frac{R}{n^2}$ 4) $\frac{R}{n}$

23. వర్షాకాలంలో రోడ్లపై నూనె పొరలు రంగుల్లో కనిపించడానికి కారణం?
1) ధ్రువణం 2) వ్యతికరణం
3) పరిక్షేపణం 4) విక్షేపణం

24. పౌనఃపున్య మాడ్యులేషన్‌లో (FM) వాహక తరంగం పౌనఃపున్యం దేనికి అనుగుణంగా మారుతుంది?
1) సంకేత తరంగ తక్షణ పౌనఃపున్యం
2) సంకేత తరంగ తక్షణ దశ
3) సంకేత తరంగ తక్షణ కంపన పరిమితి
4) సంకేత తరంగ తక్షణ వేగం

25. నక్షత్రం నుంచి వెలువడే కాంతి క్రమంగా ఎరుపు రంగుకి మారితే, అది దేన్ని సూచిస్తుంది?
1) నక్షత్రం భూమి వైపు రావడాన్ని
2) నక్షత్రం విరామ స్థితిలో ఉండటాన్ని
3) నక్షత్రం భూమికి దూరంగా వెళ్లడాన్ని
4) నక్షత్రం ఉష్ణోగ్రత క్రమంగా తగ్గడాన్ని

జవాబులు

1-3	5-2	9-4	13-1	17-3	21-1	25-3
2-1	6-1	10-4	14-4	18-3	22-4	
3-3	7-1	11-4	15-2	19-4	23-2	
4-4	8-1	12-3	16-2	20-4	24-1	